Regd. No. M. 3289 విడిప్రతిక Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౧౦౨౪౪౩ జూన్ ౭వ తేది ౧౯౩౭ సోమవారము అర్థసం॥ చందా ౩

సంపుటము ౧౨ } త్రూపుబజారు హైదరాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ వైశాఖబ॥౧౩ సోమవారము — ౨ అమర్దాదు ౧౩౪౬ ఫ. { సంచిక ౯

హైద్రాబాదు సంస్థానములో ప్రత్తిపంట

మరియు

దాని అభివృద్ధికై చేయబడినపని

ప్రత్తి—మానవుని ప్రథమావసరము

ఆహారము తర్వాత కట్టుకొనుటకు గుడ్డవాగరికతగల మనుష్యుని ప్రథమావసరము. ప్రాచీనకాలమునుండియు, మానవుడు తనశరీరమును శీతోష్ణబాధలనుండి సంరక్షించుకొనుటకు సాధనములను నిరంతరము ఏర్పాటుగావించుకొనుచునే యున్నాడు. మొదట చెట్లఆకులను, మృగములతోలుగల చర్మములను శరీరమును కప్పుకొనుటకు ఉపయోగించుచుండెను; తర్వాత క్రమక్రమముగ నూలువడకుట, నేత—ఈకళలు వికాసము చెందగానే, ఉన్ని, నార, జనపనార, ప్రత్తి—వీటితో చేయబడినవస్త్రములు ఉపయోగించబడసాగెను. నాగరికతవ్యాపించినకొలది ఎక్కువవస్తువుల అవసరముకూడ అంతకంతకు హెచ్చుచుసాగెను. అయినను ఇప్పటికిని మొత్తము ఈభూలోకవాసులలో దాదాపుసగముమంది సగముకవస్త్రులుగ నున్నట్లును, మరియొక అరవభాగముజనులు అంకెలేదిగంబరులై యున్నట్లును అంచనాకట్టబడినది. ఇట్లు ఇప్పుడుపయోగించబడుచున్న వస్త్రములను తయారుచేసిన పదింటిలో ఎనిమిదివాట్లు ప్రత్తితోనే.

భారతదేశములో ప్రత్తియొక్క ప్రాచీనత

ప్రత్తిని యంత్రములలో గుడ్డలు నేయుటకు అధికముగ ఉపయోగించుట మొత్తముమీద ఇటీవల క్రొత్తగావచ్చినదే అయినను, ప్రత్తినుండి చేతితో నూలువడుకుట చేమగ్గముచేత భారతదేశమందు చరిత్రప్రమాణాధారములచే నిర్ణయింపవీలగు కాలముకంటె ప్రాచీనమగుకాలమునుండియే విలసిల్లినకళలు.

ప్రత్తిపంటలో భారతదేశభాగము

ఇపుడు ప్రతిసంవత్సరము ప్రపంచమందుపండుపంటలో సగముకంటెఎక్కువ అమెరికాదేశములో పండుచున్నది. భారతదేశములో మొత్తము ప్రపంచపుపంటలో వేయింట ౧౭౭ పాల్లుగనున్నది. ప్రత్తిపండుదేశముల వరుసలో భారతదేశము రెండవదిగ లెక్కించదగినది.

హైదరాబాదు—ఒకముఖ్యమైన ప్రత్తిప్రాంతము

ఈదేశమందు ప్రత్తిపంటవిషయమున హైదరాబాదు సంస్థానమునకొక ప్రాముఖ్యముగల స్థానమీయదగును. ఇక్కడ సగటున ప్రతిసంవత్సరము ప్రత్తిపండించబడు విస్తీర్ణము ౩౭౫ లక్షలఎకరములై, దేశీయసంస్థానములను కలుపుకొని భారతదేశమందలి మొత్తము ప్రత్తిపంట విస్తీర్ణము దాదాపునూటికి ౧౪ పాళ్లుగనున్నది. మద్రాసు, బొంబాయి, మధ్యపరగణాలు, పంజాబు, ప్రత్తి పండించురాష్ట్రముల వరుసలో ఈసంస్థానము నాల్గవదిగనున్నది. మొత్తముమీద భారతదేశమందు పండుప్రత్తిలో పదియవభాగము ఈసంస్థానములో పండుచున్నది. ప్రత్తి పండు ప్రాంతములలో ఈసంస్థానమునకు వచ్చిన ప్రాముఖ్యతను ఇక్కడ ప్రత్తిపండించబడు భూమియొక్క విస్తీర్ణమును, అందుపండుపంటయొక్క పరిమాణమును ఎక్కువయనుటమాత్రమేకాక, ఈపంటలో చాలభాగము మంచిరకపు ప్రత్తిగల్గియుండుటయేకారణము. హైదరాబాదు గావురాణి, లేక భావినకము ... భారతదేశమందంతటను పండు ప్రత్తిజాతులన్నిటిలోను ఎక్కువనాణ్యమైనదని చెప్పవచ్చును. అది సంస్థానమందు ప్రతిసంవత్సరము ౯౭౦౦౦౦ ఎకరములకంటె ఎక్కువవిస్తీర్ణము నాక్రమించుచున్నది.

విస్తీర్ణము, పంటపరిమాణము

ఈపంటను బాగుచేయుటకు చేయబడినప్రయత్నములను, దానివలన చేకూరినఫలితములను వర్ణించుటకు ముందునేను సంక్షేపముగ ఈప్రత్తిపంటయొక్క ప్రస్తుతస్థితిని వర్ణించదలచితిని. ఈసంస్థానములో పండుపంటల విస్తీర్ణములో జొన్న ప్రత్తి రెండవస్థానమును పొందుచున్నది; జొన్న ఒకటి అంతకంటెఎక్కువ విస్తీర్ణము నాక్రమించియుండునది. బేలు౧కి ౪౦౦ పౌనులప్రత్తి చొప్పున ౪౫౦౦౦౦ బేళ్లప్రత్తి ఈరాష్ట్రమందు పండుచున్నది, ఇపుడు ఈప్రస్తుతధర సంవత్సరమునకు దాదాపు ౪౫ కోట్లరూపాయలు వచ్చుచున్నవి. ఈపంటలో చాలఎక్కువభాగము ఎగుమతికై పండించబడుచున్నది గావున, ఇదిమరియొక ఆదాయమునకు మార్గమగుచున్నదని ఎక్కువగ నొక్కిచెప్పనవసరము లేదు.

ప్రత్తి ఎక్కువగ పండుజిల్లాలు

ఈరాష్ట్రముయొక్క రెండు ప్రధానభాగములలో, మరట్వాడాప్రాంతము ప్రధానముగ ప్రత్తిపండించబడు ప్రాంతమైయున్నది. ప్రత్తియావత్తు మరట్వాడా ప్రాంతమునకు నగదురొక్కము రూపమున ఆదాయమును తెచ్చు ప్రధానమైనపంట. మరట్వాడారైతుయొక్కయు ఆ ప్రాంతపు వర్తకులయొక్కయు సంపదయంతయు ఈ ప్రత్తిపంటపైననే ఆధారపడియున్నది. ఈపంటకై చేయవలసిన పనులవల్ల చేలకొలదిమందికి పనులుదొరకుచున్నవి అందుచే ఎపుడేనిఈపంటసరిగా పండకపోయినచో, ఆనాడు వ్యవసాయవృత్తిలేని పట్టణవాసులలోకూడ చాలమందికి కష్టకాలమే.

తెలంగాణాలో ప్రత్తిప్రధానము కరీంనగరము, ఆదిలాబాదు, వరంగల్లుజిల్లాలలో నల్లరేగడభూములలో పండించబడుచున్నది. ఈప్రాంతమందు సుద్దనేలలో ప్రత్తి చాల తక్కువవేయుదురు.

ప్రత్తి పంట ఋతువు

మొత్తముమీద ఈరాష్ట్రపు ప్రత్తి కయు వర్షాధారముగనే పండిం... కర్ణాటకప్రాంతమందును ... ప్రాంతమందును ఈపంట ... బరు మొదలుకొని మార్చిలో ... పంటగా పండించబడు... నగ జిల్లాలలోనిది వి... దలుకొని డిసెంబరు లేక జనవరివరకు ఖరీఫుపంటగా పండించబడుచున్నది.

వ్యాపారపుజాతులు

ఈరాష్ట్రములో ఈక్రింది నాలుగుజాతులు వ్యాపారమునకై పండించబడుచున్నవి.

(౧) హైదరాబాదు ఉమ్రాస్.
(౨) హైదరాబాదు గావురాణి,
(౩) హైదరాబాదు కుంప్టాస్, మరియు
(౪) కోకినాడాస్.

కోకినాడాస్ జాతికొంచెము ఎఱుపురంగు కలిగినగోధుమవర్ణముగని మధ్యరకపు నాణ్యముగలది. ఇది నల్లగొండ, వరంగల్లుజిల్లాలలో మాత్రమే పండించబడుచున్నది. దానిఇప్పటి స్వరూపములో అదివిశేషముగ కల్తీగలది. దానిపొలములనుండి దారముచాల తక్కువగ లభించును.

హైదరాబాదుకుంప్టాస్, మొత్తముమీదపైదానికంటె నాణ్యమైనది. ఇదిప్రధానముగ రాయచూరులోను, గుల్బర్గా జిల్లాలోని దక్షిణప్రాంతములోను పండించబడుచున్నది. దీనిపొలములనుండికూడ చాలతక్కువ దారములభించుచున్నది.

హైదరాబాదుగావురాణి బహుశాభారతదేశపు ప్రత్తిజాతులన్నిటిలోను ఎక్కువనాణ్యమైనదిగావచ్చును. కానిదీనికి రెండులోపములంటుకొనియున్నవి. దీనిలో గింజకుతగినంతకంటె చాలతక్కువ దూదిమాత్రమే లభించుచున్నది నాందేడు, బీదరు, ఉస్మానాబాదు మరియు బీదరుజిల్లాల తూర్పుభాగములు, ఆదిలాబాదు జిల్లాలో నిర్మల్ తాలూకా—ఇవి ప్రధానముగా గావురాణి పండుచోట్లు.

హైదరాబాదు ఉమ్రాస్

జాతిలో తక్కువజిల్లాలన్నిటిలో పండుపంట చేయుచున్నది. ఈరాష్ట్రము మొత్తములో ప్రత్తిపంట వైశాల్యపరిమాణములలో నూటికి౭౦ వంతులు హైదరాబాదుఉమ్రాస్ జాతిది. ఈజాతిలో అనేకజాతులుకలిసియున్నవి, వాటిలో అనేకములు పొట్టిమరియు మొరటుదారము నిచ్చునవి. కావిఈరకములో గింజనుబట్టి ప్రత్తి ఎక్కువగుటచే, ఈ... ...ముగా ... గాదు ... బీడు.

మునేయున్నవి. ఈజాతిని సంస్కరించవలసిన అవసరమును ప్రభుత్వమువారు ఇదివరకే అనేకసంవత్సరముల క్రింద గుర్తించియున్నారు— ఈలోపములవలని నష్టములో తగ్గించుటకు అనేకప్రయత్నములు చేయబడినవి. భారతీయ కేంద్రకార్పాససంఘమువారు మంచి గ్రాంటు సహాయము చేయుటచే [ఈసంఘము దేశమందంతట జరుగు ప్రత్తిపరిశోధనఫలితములను, ప్రత్తి జాతుల సంస్కరణయత్నములను సంకలనము చేయుటకై భారతప్రభుత్వముచే స్థాపించబడినట్టిది] హైదరాబాదు గావురాణిజాతిని శాస్త్రీయవిధానప్రకారము సంస్కరించు ప్రయత్నము ౧౯౨౯లో ప్రారంభించబడెను. ఏడేండ్లలో గావురాణిజాతినివిడదీయుటకు అవలంబించబడపద్ధతులు. మీకిదివరలోఒకసారి నా ఉపన్యాసములలో చెప్పియుంటిని. అందుచే మరల వాటినిప్పుడు వివరించవలసిన అవసరము లేదు. పోయినయేడేండ్లకాలము చేసిన ప్రయత్నముల ఫలితముగా గావురాణిరకములో రెండు శ్రేష్ఠజాతులు ఉత్పత్తి చేయబడినవని చెప్పవచ్చును, అక్కొత్తజాతులకే గావురాణి ౬, మరియు గావురాణి ౧౨ అని పేర్లు. ఈ రెండుజాతులను ఇప్పుడుండువాటికంటె ఎక్కువఫలితము నిచ్చుటకు ... ౧౯౩౬—౩౭వసంవత్సరములో అందు మొదటిరకము సుమారు ౩౦౦౦౦ఎకరములలో వేయబడగా, రెండవది ౪౦౦౦ఎకరములలో వేయబడెను. ఈసారి ఈక్రొత్తజాతులు వేయబడు విస్తీర్ణము ౫౦౦౦౦ఎకరములకుపైచిలుకునని ఆశ గలదు. ఎంతకఠినముగా అంచనావేసినను, ఈక్రొత్తజాతులను వేయుటవలన రైతుకుఎకరము౧కి రూ౩లు ఎక్కువఆదాయము లభించునని కనబడగలదు. ఈవిధముగ రైతులకు ౧౯౩౬—౩౭లో సుమారు రూ౪౦౦౦౦లు లాభముకలిగెను. ముందుముందు ఇంకను ఎక్కువవిస్తీర్ణములో ఈక్రొత్తజాతుల పంటవేయునపుడు ఈలాభము ఇంకను ఎక్కువ కానుండగలదని ఆశ.

రాయచూరు జిల్లాలో, ధార్వారు రకముపై సంస్కరణచేయగా వచ్చినరకమగు జయవంతు జాతిప్రత్తివిత్తనములు ప్రతిసంవత్సరము బొంబాయి మునుపులా "సంరక్షిత ప్రదేశము" అని ప్రభుత్వాధికారముచే ప్రకటించబడిన పశ్చిమతాలూకాలలో రైతులకుపంచిపెట్టబడుచున్నవి. ఈవిత్తనములనుపంచుటకగుఖర్చును మ.ఘ.వ. హైదరాబాదు దొరల నిజాంగారిప్రభుత్వము కొంతవరకును, భారతీయకేంద్ర కార్పాస సంఘము కొంతవరకును భరించుచున్నది. జిల్లాలో పండించబడురకమును మంచి పద్ధతులపై సంస్కరించు ప్రయత్నముకూడ ప్రారంభించబడినది, కాని అదిఇంకను ముందుకు సాగక ప్రాథమికదశయందే యున్నది.

పర్భణిలో ప్రత్తిపరిశోధన కేంద్రమువద్దకు ... అనేకజాతులలో ఒకటి ... ...రాగలదను సూచనలొసగినవి ...లలో పండించబడు ...కై మరియు ...ను.

జిల్లాలు

సనాతన ధర్మాభి వర్ధక సంఘము

వర్తమానకాలములో కర్మభూమియగు భరతఖండమునందు పరిశీలించిచూచిన వేదశాస్త్రములయందలి పూర్ణధ్యానము గ్రహించక వివేకులనేకపర్యాయము అవలంబించుటవలన నవ నవ నాతనధర్మ దేవతఖండనకవికలాంగియై పలు పురుషే పలువిధములుగా గ్రహింపబడి పలువంతల పొలగుచున్నది.

మన భారతదేశమునకు మాతృభాషయయి ప్రస్తుతము ఖండాంతరవాసులచే పూజింపబడుచున్న సంస్కృతభాషను మనము సేవించకుండనుండుట కడుంగడు శోచనీయము. ఇప్పటున పైలోపమును రద్దుచేయుటకై కొందరు విద్యాభ్యసుఖులు అచ్చటచ్చట సనాతనసంఘ అను పేర్పరచుచు జిల్లా మహబూబునగరము లో చేరిన ఫరఖునగరము గ్రామములో శ్రీ ధాతృనామసంవత్సర ఫాల్గుణ॥ సరియగు తేది ౨౭ ఆర్దిబెహస్తు ౧౩౪౬ ఫసలీనాడు సనాతనధర్మాభివర్ధక సంఘమునది స్థాపించిరి. ఈసంఘోద్దేశములు ముఖ్యముగా ధార్మికవిద్యను గరిపించుట తత్ప్రబోధకములగు సభలను నప్పుడప్పుడు జరిపించి తత్ప్రధాచరణ ప్రచారాత్మకములగు విద్యార్థులనడిపించుట మొదలగునవి. గాన మహోదార హృదయులగు భారతీయులెల్లరు తమ శారీరకార్థిక సాయముల దోడ్పడి సనాతన ధర్మోద్ధరణమును జేయుదురని నమ్ముచున్నాము.

ఇట్లు
శ్రీమాన్ వెలికట్టె
నృసింహాచార్యులుగారు అధ్యక్షులు
శ్రీమాన్ వంగీపురం
కృష్ణదేశికాచార్యులుగారు కార్యదర్శి

గ్రంథాలయము ఫరఖునగరు

ఇటీవల ……న ఆంధ్రమహాసభ షాదునగర……లో జరిగినది. స్థానికులలో యెంతసం…… గలిగియుండునో తెలుసు? నేను వెళ్లి …… చూడగా యేమియు లేనట్లు తోచినది. మహాసభ యెచ్చటజరిగినది ఆ నేషొతికతో విచారించబోగా సభాస్థలమునకు దాదాపు ౭౦ గజం …యంత్రము వెళ్లితిని. చూచుటకు యింపైన మైదానము అందులో ప్రస్తుతము మాత్రము అధ్యక్షునిపీఠమునకే తయారుచేయబడిన అరుగుగలదు. దానిప్రక్క స్థానిక పాఠశాల ……లనములు జరుగుచుండుటకు ……సౌందర్యమైన స్థలమని గ్రహించితిని.

విచారించగా స్టేషను ప్రాంతమని షాదునగరని …… పురాతన గ్రామ పు పేరు …… లేక ఫరఖునగరు. ఫరఖునగరు …… అధికారులకేంద్రస్థానము— షాదునగరములో వ్యాపారస్థులు చాలమందికలరు షాదునగరములో గ్రంథాలయము లేదనియు ఫరఖునగరములో గలదనియు తెలిసినది గ్రంథాలయములో యేమైనను యువకులు గలియుదురేమోయని గ్రామములోకి వెళ్లితిని.

గ్రంథాలయము తెరవబడియుండెను ఒక …… యుండెను. అతనిని విచారించ గ్రంథాలయమునకు యెవరును …… పుస్తకములు …… తెలిపెను. …… పెట్టబడియుండుట చూ…… నిత్యము యిద్దరు …… కార్యదర్శిగారుమాత్రం …… వచ్చిపోదురు …… అది అతన్నాని ఒక ……

చారించగా స్థానిక అధికారులు కార్యదర్శిగారు మున్నగువారు తీసుకపోవుదురనియు యివ్వమువచ్చినప్పుడు తెచ్చివేయుదురనియు చెప్పెను— నేనదీనివిషయమై కార్యదర్శితో మాట్లాడవలంచితినిగాని వారు కలియలేదు— గ్రంథాలయమునకు జిల్లాసంఘ అధ్యక్షులగు శ్రీయుత వెంకట నారాయణరెడ్డిగారట— కార్యనిర్వాహక వర్గమువారు అధ్యక్షులుగారు గ్రంథాలయపు స్థితిని బాగుపరచగలరని నమ్ముచున్నాను— తర్వాత మహబూబునగరము వెళవలసియున్నగదుర రాత్రి బండిలో మహబూబునగరు వెళ్లితిని—

సంఘసంస్కారము

భువనగిరిగ్రామ యాజకులగు బ్రహ్మశ్రీ రాజగోపాలంగారు రజకుల యస్పృశ్యత పాటించవటుల ప్రకటింపబడెను. ఇదియేకాదు అబ్రాహ్మణత్వదోషమునే కొందరియెడల వీరు పాటించలేదు. ఇట్టి అభేదస్వభావులు సంఘసంస్కారాభిమానులు గావున పరదేశముల నుండియు ఇతరగ్రామములనుండియు పండితులు మొదలగువారు వీరిచేభోజనాదిసత్కారముల నందుచుందురు. భువనగిరి గ్రామములోను చుట్టుపట్ల గ్రామములలోను వీరిపలుకుబడి చాలగలదు ఇట్టియుదారస్వభావులు హరిజనుల యస్పృశ్యతానివారణకు పూనుకొనిన దేశమునకెంతయో మేలుచేసినవారై కీర్తివంతులగుదురు.

ఇట్లు
దేశాభిమాని

తిరుపతియాత్రికులకోకమనవి

నేనిదివరలో ౩౦ సంవత్సరములక్రితము తిరుపతిక్షేత్రమున కరిగియుంటిని. మరల మే నెల ౧వ తేదీని బయలుదేరి ౧౨వ తేదీని తిరుపతికొండచేరితిని. ఆడవారల కలవాటను మొక్కులు చెల్లించుటకును దివ్యక్షేత్రమున స్నానమాచరించుటకును ౧౦ మంది చంటిబిడ్డలతో భార్యాసమేతముగ బయలుదేరి పసిబిడ్డని పుట్టువెంట్రుకలనర్పించితిని. పిదప నిరుపక్కడీలలో బోనువలె నిర్మింపబడిన యంగణమందు మూడు మూళ్ల పెద్దప్పగిలిగిన ద్వారము నుండి స్వామి దర్శనార్థమువచ్చిన యాత్రికులను మందవలె తరలు మనెడిది. ఆయాత్రికులందరిలో గర్భవతులును, పసిబిడ్డలునుగలరు. అసమ్మర్దమునకు పసిబిడ్డలాగజాలరని నేను బయటనేనిలచిపోతిని. మనవాడు స్వామివారి భోగమునకిరువదియైదు రూప్యములనిచ్చి దర్శనకుతూహలమున వేచియుండ మధ్యాహ్నము రెండుగంటలకు పూటకూటివారిమ్ముంటిపట్లోకవచ్చిరి సేరులు పులిహోరనాకిచ్చిరిగాని స్వామివారి దర్శనముమాత్రము దొరకలేదు. …… కర్పూరహారతికిని …… దగ్గర …… చేయించెదరని తెలుప మూడవనాడేనిమిది రూపాయలనిచ్చి మరలవేచియుండ ధర్మదర్శనయాత్రికులనువలెనే మమ్ములనొకమందవలె లోనికి తోలదొడగిరి. త్రోపిడికొగజాలక మరల యచ్చటనే నిలువవలసివచ్చినది. ఇంతలో నొక యధికారి యిరువురయాత్రికులను స్వామునగలోనికి గొనిపోవుచు మమ్ములనటనుండి వెడలిపోవలసినదని యాజ్ఞాపించెను దూరభారములకోర్చి యాత్రికులెంతో భక్తిశ్రద్ధలతోవచ్చుచుందురో గమనింపక వారినలక్షితముగను, యవమానక…… చుచున్నారు. ఒకచీకటి …… స్వామి

అందరు తిరుపతి దేవస్థానమునందలి సోమరిపోతులను, గర్విష్ఠులగు యధికారులను ధనాశాపరులగు యర్చకులను పోషించుటకే యరుగుచున్నట్లు నాకుతోచినది.

మనము కొపురముండెడు పురములందలిగుడులన్నియు పాడుపడుచున్నవి. వీదలను యాత్రికులనగు పౌరోహితులందరు కూటికిలేకయల్లాడుచున్నవారు. ఇట్టివారి నలక్ష్యముజేసి దేవస్థానమునందలి సోమరిపోతులను గర్విష్ఠులను పోషించుటంబెట్టి పుణ్యముకలదో నాకుగోచరించుటలేదు. యాత్రికులికముందు మొక్కులు చెల్లింపదలచిన తమయింటినుండి యేడుకొండలని భావించి అచ్చటనే స్వామివారి ప్రతిమను ప్రతిష్ఠించుకొని ఆశ్రితులగు పౌరోహితులను, వీదసాదలను యాదరించి ఆక్కడిదేవాలయములందే కైంకర్యములొసర్చిన తిరుపతికేగిన యెట్టిఫలమబ్బునో ఆట్టిఫలమునే పొందగలరని నాయభిప్రాయము— తిరుపతియందే స్వామియున్నాడను భ్రమమువోవాడి సర్వాంతర్యామియు, సర్వసాక్షియునగు భగవంతుడులేని ప్రదేశములేదని గ్రహింపవలయునని నాప్రార్థన—

మసీదులందుగాని చర్చీలందుగాని యీవిధముగ డబ్బులాగు వ్యాపారమెచ్చట నగపడదు— క్రస్తులిచ్చెడు ధనముచే భోగములొసర్చిన ప్రసాదము నమ్ముకొనుటయేకాని బీదలకుచితముగపంచు ధర్మాత్ముడెవ్వడు నాకొండపయినగపడడు— స్వామిదర్శనార్థము కొరకు పైసా! స్వామి భోగములకొరకుపైసా! స్వామియర్చనలకుపైసా! స్వామిహారతిపైసా! ఈవిధముగ పైసా! పైసా! యనుకేకలుతప్ప పరమేశ్వరనామోచ్చారణమే యగపడదు— పచ్చగడ్డియందలి చెవులపిల్లలవలెనున్నదీ ధర్మకర్తలవ్యాపారము—

స్వగ్రామములయందలి గుడిగోపరములనీసడించి పుణ్యయాత్రలకని యెంతయోధనమును, అమూల్యమగుకాలమును పిచ్చిభ్రమలకులోనయి గోలుపోవుచున్నాము. ఇకనయినను భక్తులగు యాత్రికులీవిషయములను బాగుగ గ్రహించి నారికుండెడు దేవబ్రాహ్మణ భక్తులను వారివారి యూరియందలి పాడువడిన గుడిగోపురములను బాగుచేయుటకును పూజార్చనలులేక నాక్రోశించు యచటిదేవుని తృప్తిపరచుటకును అచటనాశ్రయించి స్వల్పసంతోషులగ నుండెడు పౌరోహితుల గౌరవించుటకును వినియోగింతురుగాక.

నాస్వానుభవము నీవిధమున బయలుపెట్టితిని— యాత్రికులికముందు యీవిషయముల బాగగమనింతురుగాకయని వేడుచు విరమించుచున్నాను—

ఇట్లువిధేయుడు
బి. వెంకటస్వామి

తెలంగాణా వార్తలు

[illegible] ధర్మశాలకు చందాలవసూలు

[విలేఖరి]

[illegible]

పురపారిశుద్ధ్యపు ఏర్పాట్లు అవసరము

[స్వంత విలేఖరి]

[illegible]

పురపారిశుద్ధ్యము

ఈ గ్రామమున పురపారిశుద్ధ్యము, నీటివసతులకు [illegible] ఏర్పాటులు [illegible] ఏర్పడియుండిన మంచిదిగా నుండును.

పఠనాలయము

స్థానిక పాఠశాలయొకటి యున్నదని సంగతి తెలియుచున్నది. పఠనాలయమింకను యేర్పడలేదు.

పశువులకు ప్రతి

[illegible] సంగతి తెలియుచున్నది. [illegible] సంగతి తెలియుచున్నది.

శ్రీ శ్రీ సన్నిధానం లక్ష్మీనరసయ్యగారు

[illegible]

[illegible] సంతోషపడిరి. [illegible]

ఇట్లు
[illegible]

ప్రసిద్ధ [illegible]
కస్తూరి మాత్రలు
[illegible]

ఆంధ్రోద్యమప్రచారము

కరీంనగరం జిల్లాలో ఆంధ్ర నాయకుల పర్యటనము

౭
నెమిలికొండ

కరీంనగరమునుండి జగిత్యాలకు పోవుమార్గమునగల ఈగ్రామమున ఎవరెందు భిషగ్వరులును ఆంధ్రభాషాభిమానులును గ్రంథాలయస్థాపకులునగు శ్రీయుత పి గిరి లింబాద్రిరెడ్డిగారు ఆంధ్రనాయకులను రోడ్డువంటియొక్క ముసాఫరుఖానావద్ద బాజాభజంత్రీలతో గ్రామవాసులకు నాయకులైవచ్చి సన్మానించి గ్రామమునకు గొనిపోయి దివ్యమైన విందొసంగిరి తరువాత పలువురు గ్రామస్థులువచ్చి దేశవిషయములనుగూర్చి ఇష్టాగోష్టిసంభాషణలుసల్పిరి బాల్యవివాహము, మున్నగుసంసారములు అవసరమునుగురించి మాట్లాడిరి విదిగకులముల వారిలో గ్రామములందుగల సంప్రదాయముల వివరించిరి కాలముయొక్క మార్పులను గ్రామములవారును గ్రహించుచుండుట కానవచ్చినది

ఇచ్చటిజనసంఖ్య ౧౬౦౦-ఒకలోకల్ఫండు పాఠశాలగలదు ఒక యుపాధ్యాయుడుమాత్రముకలడు ౩౦ మందివిద్యార్థులున్నారు అయున మహమ్మదీయుడు అయినదే తెలుగుచెప్పునట్లు ఇవికాక రెండుఖాన్గీ పాఠశాలలకలవు వీనిలో మొత్తము ౪౦ మందిచదివెదరు రెండుకైస్త్రవుల పాఠశాలలుకలవు

ఇచ్చటి కోమట్లలో ఇంకనువంతులు పద్ధతి కల్లదు-వంతులవలన వైశ్యులకు ఎంతోనష్టము- ఇది తొలగిపోవలెను- వల్లగొండజిల్లాలోని వైశ్యులబద్ధతిని వీరును అవలంబించిన కష్టములతొలగగలవు-

సాయంత్రము ౫ గంటలకు అల్పాహారము లు శ్రీయుత లింబాద్రిరెడ్డిగారియింట పూర్తిచేసికొనినతరువాత జగిత్యాలకై వెడలిపోయిరి-

౮
జగిత్యాల

సాయంత్రము ౬ గంటలవేళ వారు జగిత్యాలకువచ్చిరి- ఊరిబయటకు పురప్రముఖులు బాజా భజంత్రీలతో సుమారుడిపచ్చి - వీరిలో విద్యా ఆర్య వైశ్య ప్రముఖసభాసభ్యులు ఆంధ్రప్రముఖ ప్రచారకులగు శ్రీయుత మిట్టా శ్రీనివాసరావు ప్లీడరుగారును ఉండిరి- బాలికలు పుష్పమాలలతో నగరముయొక్క మధ్యవీథులగుండా మిట్టికేడ్చెను- మా మమ్మమునెల్లను ఊరిజనులు ఆంధ్రమాతకు జయజయధ్వానములు మిన్నుముట్టునట్లు చేయుచుండిరి-

ఊరేగింపు సమాప్తమైనస్థలము శ్రీరాజాధర్మజగపతిరావు జమీందారుగారి దివ్యభవనము-అతిథులకు వచ్చినంతనే చల్లనినీరును పుష్పగుచ్ఛములిచ్చిరి అతిథిసత్కారముపోగొట్ట బడినవి- ఈవనముననే మైదానములో సమావేశము వెంటనే జరిగెను- ప్రారంభమున శ్రీయుత బి ఎల్లారెడ్డిగారు (జిల్లాసంఘకార్యదర్శి) అతిథులను విడిది గా చేర్చి-వారిపేరావారివారినవివరములనుచెప్పిరి- తరువాత గ్రామవాసులతరఫున శ్రీయుత డే-యస్- లక్ష్మీరాజగుప్త [ఆయుర్వేదవైద్యశారదులు] గారు స్వాగతోపన్యాసము చదివిరి- శ్రీయుతులు సురవరము ప్రతాపరెడ్డి మాడపాటి హనుమంతరావు కొండా వెంకటరంగారెడ్డిగార్లు విద్య, ఆరోగ్యము, హరిజనాభివృద్ధి సంఘ నిర్మాణము మొదలగు ప్రస్తుతవిషయములను గూర్చి వివరముగా ప్రసంగించిరి-

శ్రీయుత గుప్తగారు తుదకు కృతజ్ఞత వందనము సమర్పించిన తరువాత సుమారు ౧౫ గంటలకు సభ ముగిసినది- ఆ యుత్సవమునకు విద్యార్థులు మున్నగువారు వైశ్యులను దీనిలో పాల్గొనుటవిశేషము- వైశ్యప్రముఖులలోనొకరు ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క లాకాలేజిలో ఎల్ ఎల్ బి- చదువుచున్నారు- ఇది ఆశ్చర్యకరముగ నుయనిపించినది-

రాత్రి శ్రీయుత శ్రీనివాసరావుగారింట విందు జరిగినది- భోజనానంతరము వలసినవారితో ఆవమునుండే నగరవాసులనేకులు అతిథులతో సాయంకాలముగా మాట్లాడిరి

శ్రీయుత శ్రీనివాసరావుగారు సంఘముల పక్షమున ఎరాయణులు, జీవితవిషయమును విశద

ఉద్యోగులకు పుష్కలముగా ఆదరణలభించుచున్నది వీరు మొదలగు బ్రాహ్మణులు- వీరియుదారహృదయము ఇతరులకనుకరణీయమగునని భావించుచున్నది-స్థానిక వైశ్యయువజనులు వీరికి తోడ్పాటు చేయుచున్నారు- దేశకాలపరిస్థితుల నెరిగి సేవచేయగనెంచినవారు బ్రాహ్మణులు వీరిని బాధించుచున్నారని తెలిసినది- ఇదిఎన్నిదినములో సాగదు- శ్రీనివాసరావుగారి ధైర్యము ప్రశంసార్హము- రాత్రి సభలో ఆర్యవైశ్య సంఘాధ్యక్షులు సభ్యులును ఇష్టాగోష్టిసంభాషణము సల్పిరి-

జూబిలీగ్రంథాలయము

ఇక్కడ రెండువందల పుస్తకములుగలవు- ఆంధ్రదినపత్రిక గోలకొండ మషీరు భారతి మున్నగునవి వచ్చుచున్నవి- గ్రంథాలయమునకు సంబంధమైన నిల్వద్రవ్యము సుమారు రు౧౦౦౦లు శ్రీరాజా ధర్మజగపతిరావుగారివద్దనున్నవని తెలిసినది- వారిపోషణ ఈగ్రంథాలయమున కత్యవసరము-

ఆయుర్వేద ఔషధనిలయము

ఇచ్చట మందులసిద్ధము చేయుచున్నవి దీనినడుపువారు విఖ్యాతులగు లక్ష్మీరాజగుప్తగారు నిర్మాతలు- వీరుచాల ఉత్సాహవంతులగు వైశ్యసోదరులు-

వివరములు

జనసంఖ్య ౧౫౦౦౦-వైశ్యులగృహములు ౫౦౦ కలవు- వీరిలోనసేకులు సంపన్నులు- ఎట్టి ప్రజాహితకార్యములైనను చేయగలరు కాని వీ యందు పూర్వాచారపరాయణత్వప్రమాంద్యము వ్యాపించియున్నది యువజనుల ప్రబోధముపైన ఉల్లేఖింపబడినది- ఇచ్చట హైస్కూలుకలదు- కరీంనగరముజిల్లాలో హైస్కూలురెండే- ఒకటి కరీంనగరములోను రెండవది ఇచ్చటనుగలదు- హిందూబాలికా పాఠశాలగలదు- ఉపాధ్యాయిని స్థానికులబాలికలను వారితలిదండ్రుల మెప్పును ఎక్కువగా ఆకర్షించుటలేనటు కానవచ్చుచున్నది- ఇంతటిపురమున బాలికా ఉన్నతపాఠశాల కావలయు సాధనములుకలవి-

అల్పాహారపువిందు

మరునాటి (౩-౬-౩౭) ఉదయమున అతిథులకు వైశ్యసంఘాధ్యక్షులు అల్పాహారమొసంగి సన్మానించిరి- వీరుచాల ఉత్సాహవంతులు

ఎనిమిదిగంటలతరువాత ఇచ్చటినుండి ప్రయాణముసాగి ౧౦ గంటలవరకు కోరుట్ల గ్రామమును ఆంధ్రనాయకులు ప్రవేశించిరి-

(౯)
కోరుట్ల

ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీయుత వెంకటరంగారెడ్డిగారు పరిపనను సహా ఇచ్చటికి ౨-౬-౩౭ వతేది ౧౦గంటలకు నాడు ఉదయము ౯ గంటలకు జగిత్యాలనుండివచ్చిరి

కాగితపు పరిశ్రమ

ఇది జగిత్యాలతాలూకాలోని యొక్క పెద్ద గ్రామము జనసంఖ్య ౬౦౦౦ ఇచ్చట ప్రభుత్వమువారి ప్రైమరీపాఠశాలకలదు హిందూ బాలికలకు పాఠశాలలేదు ఇచ్చట మహమ్మదీయసంఖ్య గొప్ప ౨౦౦౦ ఈగ్రామములో కాగితపుపరిశ్రమ అనేకపేరుగలదు దీనిలో ౨౦౦ గృహములు దురకలవున్నవి వీరంద రును పూర్వమునుండి కాగితము చేయుచుండువారు- ఇప్పుడిటిపని చేయువారున్నారు కాని శ్రేష్ఠమైనకాగితము చేయు పరిశ్రమ కాల ఒకటిమాత్రమేకలదు దీనిని రెండుభాగములుగా చేర్చిరివిపణిలోనీపంపించి విపుమున్నారు- నిజాం ప్రభుత్వమువారు వీరికి కొద్దిపాటి

ధనముఅప్పుఇచ్చి సహాయము చేయుచున్నారు కాని కాగితము విక్రయమునకు ఏర్పాటులింకను చేయలేదు సుమారు వేయిరూపాయల విలువగలకాగితము నిలచియున్నది

శ్రీమాన్ సేనాపతి నృసింహాచార్యులు గారు

ఈవిద్వాంసుడిచటి వాస్తవ్యుడు నేటికి ౬౦ సంవత్సరముల క్రిందటివరకు వీరుఇచ్చట రెండు విద్యాసంస్థలనడుపుచుండిరి (౧) వేదాంతవిద్యయవర్ధనీపాఠశాల, దీనిలో ౫౦ మంది విద్యార్థులుండిరి వీరికి భోజనాది సదుపాయములు ఉచితముగానే చేయబడుచుండెను వివిధశాస్త్రములు సాహిత్యము నేర్పబడుచుండెను [౨] ఆంధ్రగీర్వాణ వాణీవిలాసగ్రంథాలయము దీనియందు ఉభయభాషలగ్రంథములు చాల ఉండినవి రామాయణములోని అనేకకథాంశములను విద్యార్థియగు శ్రీశుకాచార్యులు [అమ్మారుతాలూకా మగ్గిడిగ్రామనివాసి] గారితో పలువర్ణములలో వ్రాయించి వానిని గ్రంథములలోనుంచియున్నారు ఇట్టివి ౩౦ వరకుగలవు ఇవిగాక భగవద్గీతాబోధనసందర్భమును ఒకపెద్ద మ్యాపుగా వ్రాయించి యుంచబడినది

ఈరెండుసంస్థలును పదిసంవత్సరములవరకు జరిగినవి వీనికొరకు రెండు పక్కామందిరములు కట్టించి కట్టింపబడినవి పాఠశాల ఉపాధ్యాయుల నివాసముకొరకొకయిల్లు కట్టించిరి- ఇప్పుడు ఈగృహములన్నియు నిరుపయోగముగనుడియున్నవి- శ్రీఆచార్యులుగారు ధర్మపురిలోనున్నారట- వీనిని సదుపయోగమునకు తెచ్చుట ఉచితమగుకార్యము- కోరుట్లనుండి దళిత ఆంధ్రమహాసభాధ్యక్షులు పరివారముతో మిట్టపల్లికేగిరి-

౧౦
మిట్టపల్లి

సుమారు ౩౫౦౦ జనసంఖ్యగల పెద్దగ్రామము ముస్లిం కార్యాలయము మున్నగుల ఈగ్రామమున వారు ఖద్దరుకేంద్రము- ఖద్దరుపరిశ్రమ- ఈగ్రామము ప్రపంచప్రసిద్ధిగాంచిన ఖద్దరుస్టోరువలననిచ్చుచున్నది- కొన్నిసంవత్సరములనుండి ఇచ్చట అఖిలభారత చరఖాసంఘము (All India Spinner's Association) మహారాష్ట్రశాఖసంబంధమగు ఖద్దరునిలయము ఉంచబడినది- ఇచ్చట చుట్టుపట్టులనుండ ౫౦ గ్రామములలోనివారి, నేతగాండ్లు, నేతలచే సిద్ధపరుపబడిన ఖద్దరు సుమారు ౫ వేల రూపాయలకిలగలదియుండును- నెలకు సుమారు ౧౦ వేల సరకుకొనును- దీనినుండి సరకు హైదరాబాదు, వార్ధా, ఔరంగాబాదు పునహా, బొంబాయి మున్నగుప్రదేశములకు పంపబడుచున్నవి- ఇచ్చటి అపోసిషను అధికారులు చేయించుచున్న కార్యముల వివరము

౧ జీవనపద్ధతిమీద ఏకులువడకించుట, ౨ నూలువడకుట, ౩ గ్రామములలో బట్టలు నేయించి వానిని నిలువచేయుట ఆయాకేంద్రములకు ఎగుమతిచేయుట, ౪ బట్టలకు రంగులువేయుట ౫ పనిచేయువారలకు ఉచితవైద్యాలయము ౬ బాలురకు పాఠశాల, [౫౦ మంది బాలికలకలరు- వీరిలో మహమ్మదీయబాలికలుకూడ ఉన్నారు- ఒకఉపాధ్యాయినికలదు-]

ఈసంస్థవలన సుమారు ౫౦౦ మంది నూలువడకువారికి దినమునకు ౫ అణాలనుండి ౩౺ అణాలవరకు జీవనము లభించుచున్నది- ఇట్లే ౪౦౦ వందల నేతపనివారికిని, ౫౦౦ మంది పింజారులకు [దూదివేకువారికి] ను జీవనము లభించుచున్నది- నేతపనివారికిచ్చు జీతనములో నుండి రూపాయకు రెండుపైసలచొప్పున తీసికొనబడి కూర్చబడిన ధర్మనిధినుండి బాలబాలికలకు పైవెచ్చించువిధమున పాఠశాలలేర్పరుచబడియున్నవి

ఇంతమందికి జీవనోపాధికలిగించుచున్న ఈ సంస్థ మహోపయోగమనుటకు ఈప్రాంతమున ఇంతయుండిచే ఇంతపనిచేయించగలసంస్థ వీటిచే దియామండి వచ్చినవారు చేయించుచున్నారు తగినశ్రద్ధ చేసియుండినచో ఎంత

మ ఘ వ నిజాంస్టేటు రైల్వే

రేట్లలో ప్రత్యేక తగ్గింపులు

రైలు—రోడ్డుమీద పనులు జారీచేయుసర్వీసు
వరంగల్ హైదరాబాదు మరియు సికింద్రాబాదులలో
1 జూలై 1937 నుండి అమలులోనికి వచ్చును

రైలుద్వారా పైపట్టణములలో సుంకగు 1కి అ 2—1 పై నష్ట ఎగుమతి, దిగుమతులకు ఒక్కొక్కచోట ౮ పై చొ॥ మాలుదారుల పూచీతోకూడా క్రిందివస్తువులు పంపువారి గోదాములనుండి చేరవలసినవారి గోదాములలోనికి చేర్చబడును

హైదరాబాదు సికింద్రాబాదునుండి వరంగల్లుకు

ఆసిడ్లు, బీడీలు, బిస్కెట్లు, N O C సిగరెట్లు, ఎండిపండ్లు, పోకలు, ఓం గాణిసరుకు, కాఫీ,టీ మొదలైనచిల్లరసరుకులు, బస్తాలు, ఇనుము,ఉక్కు, దక్కన్ "బి" ఆలుగడ్డలు, మరియు సబ్బు, పిండిసామానులు, బెల్లము, ఉల్లిగడ్డలు, చింతపండు, వస్త్రములు, PP, వస్త్రములు PP కానివి

వరంగల్లునుండి హైదరాబాదు సికింద్రాబాదులకు

తవుడు, విలాయతిమూంగు, పొట్టుతీసినవి తీయనివి, నార, ప్రెస్సుచేయబడినది ప్రెస్సు చేయబడనిది.

ధాన్యము, పప్పులు, మసాలాదినుసులు, దక్కన్ "బి" ..... లుPP మరియు PP కానివి.

ము అధికారులుగాని, నిజాంరాష్ట్రపు స్టాంపుల మిశాఖవారుగాని ఇ తపనిని చేయించియుండరు- ఇది మన ప్రభుత్వమువారికి తోచక పోవుట ఆశ్చర్యకరము! మనలో గలశక్తి మనకు తెలియదు- పరలు వచ్చి "నీలో నిట్టియోగ్యత యున్నది-చూచుకో" అని చెప్పిన గాని మన మువ్యక్తము చేయజాలని దుస్థితిలోనున్నాము-

ఇప్పటికైనను మన ప్రభుత్వమువారు ఈ నేతపనులవలని సరకులను ఎక్కువగా గాని ప్రోత్సహించవచ్చును- సర్కారువారు ఏయేశాఖలకు దేస్సులిచ్చుచుందురో వారికొరకు ఈస్టురునుండి ఒట్టల తెప్పించినచో దారిద్ర్యులనుండి అనేకులను తప్పించగలిగియుందురు- ఇట్టిపరిశ్రమలు మనరాష్ట్రములోని ఏయే ఇతరస్థలములలో స్థాపించవీలుగలదో మన ప్రభుత్వమువారు ఇకనైన పరిశీలించినచో అనేకులకు జీవనోపాధి ఈకష్టకాలమున కలుగగలదు' ప్రభుత్వమువారి పరిపాలనశాఖవారి ఘనబుద్ధులను, అల్పసంఖ్యాకులగు బ్రిటిషిండియావారు చేయుచున్న ఈకృషి స్మరణకువచ్చునట్లు పరమేశ్వరుడనుగ్రహించు గాక!

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నోట్:— చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును.

సర్కసులో టిక్కెట్టులేని అరబ్బుల పోరాటము

పోలీసులకు కొందరికి దెబ్బలు

(స్వకీయవిలేఖరి)

ఆసిఫాబాదు: ౨౬-౫-౪౬-

అపరిమితమైన ఎండవేడిమి

ఆసిఫాబాదుకు చుట్టు గుట్టలు గలవు-అందుచేత అపరిమితమునైన ఎండలు, మరియు వేడిమి మించిపోయినది- జనులు నీటిని బావినచే పలోతె వాపపడుచున్నారు- ఇదియుగాక చెప్పుతలవిగాని గాలి, గొప్ప వడలచేత వచ్చుచున్నది- రాత్రివేళ పెటుజాచినను గుట్టలపైన నెలక్ట్రిక్ దీపములు వెలిగించిన చందము దోచును-

పోలీసు, అరబ్బులకలహము

తేది ౨౪ వతీర్ ౧౩౪౬ ఫసలీ రోజునగా త్రిసుమారు ౯ గింటలకు ఆసిఫాబాదులోనొక సర్కసు జరుగుచుండగా క్రొత్తగావచ్చిన అరబ్బులు ౧౦ మంది టిక్కెట్టులేక లోనికి ప్రవేశింప యత్నించినందున సర్కసువారు కావలియున్న రక్షకభటులకుజెప్ప వారు అడ్డగించిరి- అందుచేతపోలీసులకు మరియు నరబ్బులకు కలహము ప్రారంభమైనది- పోలీసు సీటీలు మొదలైనవి- చాలమందిపోలీసులుజమగూడిరి. అధికారులుకూడవచ్చిరి- కొందరురక్షకభటులకును, అరబ్బులకును గాయములుతగిలినవి- తుదకు అరబ్బులు రాళ్లతోనురువ్విరి- ఇతలులకుకూడ రాళ్ళదెబ్బలు తగిలనవి- ఒకఅరబు పట్టుబడెను- తక్కినవారు పారిపోయిరి- పట్టుబడినఅరబు తలపగిలియున్నందున ఆసుపత్రియందుంచిరి- విచారణ జరుగుచున్నది-

---

శ్రీ లక్ష్మి ముందునకు నడచుచున్నది.

వాల్యుయేషన్ ఫలితములు

30 ఏప్రియల్ 1936 కు ఆఖరగు 4 సంవత్సరముల అంతమందు

తెలియజేయబడిన బోనసు

పూర్తిజీవితమునకు రు 20 వెయ్యికిసం॥ రమునకు

ఎండోమెంటు రు 16 „ „

వ్యాపారము 8.00.00.000 లకు మించినది.

నిధి 90.00,000 లకు మించినది.

మ. ఘ. వ. నైజాం రాష్ట్రమునకు

చీఫుఏజంట్లు కావలయును-

దరఖాస్తులు పంపుడు.

లక్ష్మీయిన్షూరెన్సుకంపెనీ లిమిటెడ్,

బ్రాంచి:— ఫోర్టు, బొంబాయి.

మెట్రిక్యులేషన్ పరీక్షా ఫలితములు

౧౩౪౬——౧౯౩౭

విశ్వవిద్యాలయము

(మత శాఖ)

ఒల్దా దారుల్ ఉలూం ఉన్నతపాఠశాల

రూల్ నెంబరు ౧- సయ్యదుఖాసిం, ౨-మహమ్మదురుకనొద్దీన్, ౭-మిర్జాబషీర్ బేగు, ౯ షేఖుఅహమదు వలీహుసేన్ ఉమూరి, ౧౦ మహమ్మదుహాషం

చంచలగూడా ఉన్నత పాఠశాల

౧౭-మహమ్మదుఅఫ్సరొద్దీన్, ౧౯-సయ్యదుఅలంఖూంద్మీర్.

బీదరు ఉన్నతపాఠశాల

౨౦-మహమ్మదు గౌసు మొయొద్దీన్.

నల్లగొండ ఉన్నత పాఠశాల

౨౨-మహమ్మదుమహమూదలీ, ౨౩. సయ్యదుఅబ్దుల్లా, ౨౪-సయ్యద మహమ్మద యహియాఖాద్రి.

రాయచూరు ఉన్నత పాఠశాల

సయ్యదువజీరుద్దీన్ అహమదు.

మరెవాడ ఇసామియా హైస్కూల్

౪౯౦ మహమ్మదుఅహమదు సిద్దిఖి.

కళాశాఖ

[ప్రథమతరగతిలో జయముపొందినవారు]

రూల్ నంబరు: ౧౭౫౭-పి వి. నృసింహ్వారావు[ఇంటర్మిడియేట్ కాలేజ్ వరంగల్]౧౩౬౯-గోవిందుదేశముఖు[షాద్ నగర ఉన్నతపాఠశాల]. ౧౯౧౨- రాజిరెడ్డి, [కరీంనగరు ఉన్నతపాఠశాల], ౧౭౯౦ టి.పుల్లయ్య. మరియు ౧౭౯౧-ఎన్. వరంధ రామారావు [ఖమ్మం ఉన్నతపాఠశాల]

మహబూబునగరం

౩౪౪-మహమ్మదుఅబ్దుల్వహాబు, ౩౪౬-మహమ్మదుగులాంమొయొద్దీన్, ౩౪౭-సయ్యద సమీఉల్లాహుసేని, ౩౫౦-టి. పుల్లారెడ్డి, ౩౫౨. కే-గాలన్న, ౩౫౩-ముక్కుర్రంగయ్య, ౩౫౪ సయ్యదుకరీమొద్దీన్. ౩౫౫-మహమ్మదుఅబ్దుల్రహిమాన్, ౩౫౬-మహమ్మదు స్తగర్,౩౫౭, సయ్యదురఫీఉద్దీన్, ౩౫౮- మహమ్మదుఅబ్దుల్జబ్బార్, ౩౫౯-సీతారామాచార్, ౩౬౦. శ్రీ వెంకట్రామారావు, ౩౬౧-ఆర్ యస్.బాబు, ౩౬౨-రామసింగు, ౩౬౪-కృష్ణయ్య. ౩౬౫. ఎస్-గోపాలరెడ్డి, ౩౬౬. సర్వా వెంకటరావు, ౩౬౭. వి. లక్ష్మణరావు.

నల్లగొండ

౩౭౩-నృసింహస్వామి, ౩౭౪-సి. శ్రీనివాసరావు,౩౭౬-మీర్ మన్సూద్దీన్ అలీఅక్బర్, ౩౭౯ మహమ్మదుషఫతుహుసేన్ సిద్దిఖి. ౩౮౧గులాం దస్తగీరుఫరకీ,౩౮౨-మహమ్మదు సిద్దిఖ్ ,౩౮౪ మహమ్మదుముజ్తబహుసేన్, ౩౮౫-మహమ్మదుఅబ్దుర్రహిమాన్ చిష్తి, ౩౮౬-మహమ్మదు అబ్దుల్ హమీదు,౩౮౭-మిర్జాగహిమాన్ బేగు, ౩౮౮-మహమ్మదు మొయొద్దీన్ అలీ. ౩౮౯-షేఖుఅబ్దుల్ఖాదరుజీలాని, ౩౯౦. సయ్యదుమహమూదుహుసేన్, ౩౯౧-వి. వెంకటేశ్వరరావు. ౩౯౨-వి.రామలక్ష్మయ్య, ౩౯౪-వి.రామచంద్రారెడ్డి, ౩౯౫-ఎం.వెంకటేశ్వరరావు,౩౯౬. బి.నర్సయ్య, ౩౯౮-టి. లింగయ్య,

నిర్మల్

౩౯౯-మహమ్మదుదేసుహైదలీ, ౪౦౦-మహమ్మదుసంషొద్దీన్, ౪౦౧-మీరామొయొద్దీన్. ౪౦౬-రామచంద్రారెడ్డి, ౪౦౭- ముకుందరావు, ౪౦౮-వినాయకరావు, ౪౦౯-బి. కిషన్ రావు, ౪౧ -శ్రీనివాస, ౪౧౧ ... రావు,౪౧౨ గణేశప్రసాద్, ౪౧౩-కిష్టయ్య.

మెదకు

౪౧౫-మహమ్మదు నిజామొద్దీన్ హసన్ అన్సారి, ౪౧౬- ఆర్ వెంకటేశ్వరరావు, ౪౧౮-మహమ్మదుదావూద్ఖాన్ , ౪౨౦-మహమ్మదుఅబుల్ అజీజ,౪౨౧ మొయినొద్దీన్ హసన్ నిజామి, ౪౨౨-ఎం-రాములు ౪౨౩ అర-సుబ్రహ్మణ్యం.

బీదరు

౪౭౮- సయ్యదుఅబ్దుల్వహీద్ [దీన్యాతులో అపజయము] ౪౩౯.మహమ్మదుఅబ్దుల్అజీజుఫారూఖీ, ౪౪౦-మహమ్మదు ఖూర్షీద్అహమద్, ౪౪౧-ఎన్. కౌస్తుభ్, ౪౪౫-మీర్ మఖ్సూద్ అలీ.

నిజామాబాదు

౪౬౯-మహమ్మద్ అజీజ్. ౪౭౫-కే-పురుషోత్తమరావు, ౪౩౯ ఏ వెంకటరావు. ౪౭౧-హనుమంతరావు, ౪౯౨- సయ్యదుఖాజా అబ్దుల్ అజీజ్, ౫౦౧ - వెంకటేశ్వరరావు, ౫౦౨-నరహర్ రావు, ౫౦౩- లక్ష్మీకాంత్, ౫౦౫-మాణిక్యరావు కూడూర్కర్. ౫౦౬-రామాగోపాల్ రెడ్డి, ౫౦౮-ఎం-రామా రావు,

నాందేడు

మహమ్మదుఅబ్దుల్లతీపు [దీన్యాతులో అపజయము] ౫౧౮-అబుల్వాహెద్, ౫౨౯-వినాయకరావు సర్జే, ౫౩౦-బిల్లరాంకిషన్ రావుహుదుబాద్, ౫౩౧- దత్తాత్రేయ పద్మనాభ ఖందార్కర్, ౫౩౨-నర్సింగరావుఖందార్కర్ ౫౩౩-దిగంబరరావుముక్తేదర్, ౫౩౬-మహమ్మద్ సిద్దీఖుషరీఫు, ౫౩౭-మహమ్మదుమారాబు అలీఖాన్,౬౩౮-సయ్యదుఅల్లాఉద్దీన్ ఖాద్రి, ౫౪౦-భగవాన్ వినాయకరావుకేశపాండ్యే-

ఉస్మానాబాదు

౫౪౯-మహమ్మద్ న్యాజ్ అహమద్ ఖాన్ [దీన్యాతులో అపజయము] ౫౫ -మహమ్మదుఖాన్, ౫౪౧-కేశవకీటుకేళ్, ౫౫౨-మధూకర్ శోళాకర్, ౫౫౩హరికుల్కర్ణి, ౫౫౪, బలభీంహంగే, ౫౫౭- వామన్ మేండకర్, ౫౫౯-నారాయణ కుల్కర్ణి-

౭ వ పేజి చూడుడు

కలరా భయములేదు కలరా భీతిజెందకుడు

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్స్ నిశ్చయము కాపాడగలదు.

గ్రహణి, అతిసారము, కలరా రక్తవిరేచనములు, కడుపునొప్పిరములు అజీర్ణము వాంతి భేదులు మొదలగువాటిని తప్పక కుదుర్చును. రెండు మూడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులు కట్టుకొనును. అనేకులు మావిక్టర్ డ్రాప్స్‌ను ఉపయోగించి ప్రాణముల కాపాడుకొని యోగ్యతాపత్రికలనొసగియున్నారు. కలరావ్యాధులకు వాడబడుచుండు ఔషధములలోకెల్ల మావిక్టర్ డ్రాప్స్ ప్రశస్తమైనదని డాక్టరులు పొగడియున్నారు. మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

సోల్ ఏజంట్లు: విక్టర్ అండు కో

పెద్దగడియారం హైదరాబాద్ దక్కన్

దవాఖాన, విక్టర్ అండుకో

సుల్తానుబజారు

గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ ర వైశాఖ బ॥ ౧౩

సోమవారము

పూర్వాచార పండితులకు శ్రీనివాసశాస్త్రిగారి బోధ

మైసూరుసంస్థానమందలి విద్యాలయములలోని పండితుల మహాసభ నుపక్రమించుచు గతగురువారమునాడు రైటు ఆనరబిల్ వి. యస్. శ్రీనివాస శాస్త్రిగారు ఆపండితులనుద్దేశించి చెప్పిన వచనములు మనఆంధ్రలోకముగూడ ఆదరముతో హృదయమున పర్యాలోచించుకొనదగినవి. శ్రీనివాసశాస్త్రిగారు పూర్వాచారులగు పండితులలోని ప్రధానలోపమును చాలచక్కగా వ్రేలుపెట్టి ఎత్తిచూపినారు. మన ప్రాచీనపండితులు అనేకులు ఒక్కమాటలో చెప్పవలసినచో, తమక్రింద నలుపుగానరి గుర్తింజను బోలియున్నారనవచ్చును. వారలకు పాశ్చాత్యసంస్కారమైనదంతయు హేయమే. తమ విద్యయొక్కటే ఆముష్మికవిద్యయనియు, ఇంగ్లీషు చదువు కేవలము పొట్టకూటిచదువనియు నొక అభిప్రాయము సాధారణముగా మనపండితులలో వ్యాపించియున్నది నిజమే. వాస్తవముగ మనపండితులు తామెవరిని కేవలము కుక్షింభర వ్యాపారులని నిరసించుచున్నారో, వారలయంత కుక్షింభర వ్యాపారము ఆ పండితులు [illegible] గలదు. "కేవలము [illegible] అంగలను [illegible] పుంగవులు [illegible] యుండి [illegible] యుంటున్నారు [illegible] రాలో [illegible]" [illegible] శ్రీ [illegible] శాస్త్రి [illegible] లుండరు [illegible] అనేకులు [illegible] సాధారణముగా [illegible] "[illegible]" [illegible] లో [illegible].

మొత్తము మీద [illegible] మును బాగుపరచవలెననిన [illegible] బోవలెను "బ్రాహ్మణాచారములను అనుష్ఠించుటయే అన్నింటికన్న ఎక్కువవిషయముగా భావింపరాదు." ప్రధానముతో అప్రధానములేవో గమనించి ధర్మము కాలానుగుణముగా మారుచుండునని గుర్తించి శ్రీనివాసశాస్త్రిగారి ఉపదేశప్రకారము "సనాతనధర్మసంరక్షణార్థముయిదీక్షాబద్ధులైయున్నారో ఆసనాతనధర్మముల పరమార్థమునుగ్రహించి సార్థకముగా అనుష్ఠించి సనాతనధర్మముల ప్రభావమును ప్రకాశింపజేయవలెనుకాని నిస్సారమయిన బాహ్యాచారకాండలతో సనాతనధర్మములను కళావిహీన మొనర్పరాదు."

శ్రీనివాసశాస్త్రిగారి ఈప్రబోధము వంటిదే, మహారాష్ట్రమందు బ్రాహ్మణ కుటుంబములు ఎక్కువగానుండు [illegible] నగరముజిల్లాలోని మంథెన విజ్ఞానప్రచారిణీగ్రంథాలయ వార్షికోత్సవ సందర్భమున (౨౯ మే నాడు) ఆఉత్సవమున కధ్యక్షతవహించిన శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారిచే ప్రత్యేకముగా బ్రాహ్మణులనుద్దేశించి చేయబడినది. వారు ప్రాచీనకాలమున బ్రాహ్మణుల ఆధిక్యతను జెప్పి, ఇపుడాగుణములు లోపించినవనియు, అవి ప్రధానములుగాని, కాలమునకు అనుగుణములుగాని బాహ్యవేషము ప్రధానముకాదనియు, సూచించుచు, "మీపూర్వవైభవమును జ్ఞాపకము తెచ్చుకొనుడు. పూర్వపు తేజస్సుగలిగినవారిని స్మరణమాత్రము చేయుటచాలును. సంఘమునకు సేవజేయుడు. అహింసా సత్య మస్తేయం శౌచమింద్రియ నిగ్రహః అనునవి బ్రాహ్మణధర్మములు. బ్రాహ్మణులు విరికితనము వదలి ఈశక్తుల నలవడచేసుకొనిన పూర్వపుయోగ్యత కలుగగలదు...... కాలమునకు తగినట్లు నడచుకొనవలెను." అని ప్రబోధించిరి. ఇట్టి ప్రబోధము ఎంతేని జరుగవలసిన అవకాశమున్నది. హరిజనులకష్టములను తొలగించి వారలను వారల హైన్యదశనుండి ఉద్ధరించి సంఘమునందు వారలకు ఇతరులతో సమానమగు గౌరవ ప్రతిపత్తులను కలిగించవలెనని ప్రచారము చేయువారలకు ఆటంకముకలిగించుట ధర్మమాత్రి సకలవర్ణములకును ధర్మమునందు ఆవశ్యముగనుండి [illegible] వలసినవారైన బ్రాహ్మణవర్ణమువారిని నేడు వరించియున్న మాంద్యమును తొలగించుటకు యత్నముచేయుటయూ—— మన రాష్ట్రమందలి వర్ణాశ్రమధర్మ సంరక్షక మహాశయులును, సనాతనధర్మాభివృద్ధిసంఘములును తమ విప్పక [illegible] బుద్ధితో చెప్పుగాక! ఇపుడున్న ఈసంఘములకింకను మొండిబట్టువదలనిచో ధర్మము సంరక్షింపబడకపోయుననిన స్తోత్రమును మనస్సునందుంచి, ఈఆఘమనే బ్రాహ్మణవర్ణసంశుద్ధికి శ్రద్ధతో పూనుకొనదగును.

---

౫ వ పేజి తరువాయి

స్త్రీలకళాశాల

౫౬౬—కౌశల్యబేగం, ౫౬౭—వహీదున్నిసాబేగం సిద్దీఖి.

ఔరంగాబాదు

౧౯౯౭—అబ్దుల్ ఖాయి, ౧౨౦౧ ముఖ్తార్ జలీ, ౧౨౦౨. అతాయుల్రహిమాన్, ౧౨౦౬—సయ్యదు ఖ్వాజా మొయినొద్దీన్ ౧౨౦౭—ఆయూబ్ అహమదు, ౧౨౧౧—మహమ్మదుతమీజొద్దీన్, ౧౨౧౪—సయ్యదు అహ్మదులత్ఫాన్, ౧౨౧౭—సయ్యదుమహబూబు (దీనాతులో అపజయము) ౧౨౧౯—మిర్జా అహ్మదు అలీబేగు, ౧౨౨౧—జాహెద్ ఖాన్, ౧౨౨౨ కిషన్ రావు, ౧౨౨౬—ప్రభాకర్ దేశపాండ్యే ౧౨౨౮—దత్తాత్రేయం, ౧౨౨౭—హనుమంత గోవిందరావు దేశపాండ్యే, ౧౨౩౦—రఘునాథ్ పర్హాటకర్, ౧౨౩౧—లక్ష్మణ్ రావు కల్కర్ని, ౧౨౩౫—కిషన్ రావు దేశపాండ్యే, ౧౨౩౬—గోవిందరావుటానే, ౧౨౩౮—దత్తాత్రేయజోషీ, ౧౨౩౭—నీలకంఠదేశపాండ్యే, ౧౨౩౯—వెంకటేశ్వరరావుదేవ్ ౧౨౪౧—కాశీనాథత్రియంబకరావు నతూర్కర్, ౧౨౪౨. అనంతకాశీనాథరావు, ౧౨౪౪ — గోపాల త్రియంబకరావు జోషి, ౧౨౪౩— మహమ్మదు సాదఖుబద్దీన్. ౧౨౪౭—సయ్యదుఅహమదుహుసేన్, ౧౨౪౯—మహమ్మదుల్యాహుబుష్ ఖు. ౧౨౫౦— మిస్బాహొద్దీన్ అహమదు, ౧౨౫౧—మీర్ అస్గర్ అలీ, ౧౨౫౩— షేఖుబషీరొద్దీన్ [దీనాతులో అపజయము] ౧౨౫౪—చంద్రకాంతరెడ్డి, ౧౨౫౫—శ్రీనివాస కిషన్ రావు దాశరథే, ౧౨౫౬—ధర్మచంద్రబాబారావు, ౧౨౫౮—నారాయణరావు పాండే ౧౨౫౭—దేవిదాస్, ౧౨౫౯, బాబు విశ్వనాథరావు, ౧౨౬౨—గోవిందరావు స్లేగాపుంకర్, ౧౨౬౪—విశ్వనాథుపాంత్రే, ౧౨౬౫. కిషన్ లక్ష్మణ్ రావు, ౧౨౬౮— వాసుదేవ లక్ష్మణ్ రావు, ౧౨౬౭—వసంతశంకర్ రావు, ౧౨౬౯—త్రియంబకరావు దేశపాండే.

ఖాస్గీ

౧౪౫౩—భగవాన్ దాసు, ౧౪౫౬—దుర్గాదాసుతుల్సీ, ౧౫౬౩—చింతామణిరావు జోషి ౧౪౬౬—హరిహరరావు, ౧౪౬౯—నారాయణ—

జాల్నా

౧౨౭౬ మహమ్మదు అమీనొద్దీన్, ౧౨౯౩ దత్తాత్రిలాల్, ౧౩౦౪ శంకరరావు పాఠక్, ౧౩౦౮ రంగనాథగోపాల్ రావు గంగాపూర్ కర్, ౧౩౦౭ అతంశేంగ్, ౧౩౦౯ మగన్ లాల్ సాహు.

పర్బిణీ

౧౩౨౭ మీర్ మహబూబలీ. ౧౩౩౯ మహమ్మదుఅబ్దుల్ అజీజు సిద్దీఖి. ౧౩౩౯ వాసుదేవ దేవాల్కర్, ౧౩౫౧ అనంతనామే, ౧౩౫౨ దత్తాత్రి అష్టాపూర్కర్, ౧౩౫౪ వాసుదేవ మూడ్కర్. ౧౩౫౫ రాజేశ్వర్ వాంగకర్, ౧౩౬౧ మీర్ మొయినొద్దీన్ అలీఖాన్, ౧౩౬౨ గులాంముర్తుజా, ౧౩౬౩ మహమ్మద్ అబ్దుల్ రహిమాన్ హింగోలీ, ౧౩౬౫ హరిహర్ హింగోళకర్, ౧౩౬౬ గణపతి తెంగాలె, ౧౩౬౮ దత్తాత్రేయ తెంగ్, ౧౩౮౦ గణపతిదేశముఖు ౧౩౮౧ సుఖారాం, ౧౩౮౨ శివరాం,

బీడు

౧౪౦౨ మస్వూహొద్దీన్, ౧౪౦౩ మహమ్మదుజాఫర్, ౧౪౧౪ రాంకిషన్ నహాగేలె, ౧౪౧౫ మానుమంత్, ౧౪౧౬ సీతారాంమగరా, ౧౪౧౭ అనంత్ అమ్లేకర్, ౧౪౧౯ నాగేశపటేల్, ౧౪౨౦ తుకారాంభూళే, ౧౪౨౩ సయ్యదుషఫీదరలీ, ౧౪౨౪ అబ్దుల్ సత్తార్ ఖాన్, ౧౪౨౮ మహమ్మదుఅజీజొద్దీన్ ౧౪౨౭ మహమ్మదుహుసేన్ ఖరషీ, ౧౪౩౦ నాథ్ రావుకొత్వే, ౧౪౩౧ రతన్ చంద్ కంజ్నె, ౧౪౩౨ భ్రాతృసాహెబు గట్కర్. ౧౪౩౫ రాఘవేంద్రరావు శాస్త్రే.

మోమినాబాదు

౧౪౪౩ అతాయుల్రహిమాన్ ఖాన్, ౧౪౪౬ నారాయణ, ౧౪౪౮ మాధవరావు, ౧౪౪౯ బషీరుఅహమద్ ఖాన్ (బషీర్), ౧౪౫౦ మహమ్మదుఅబ్దుల్లమీదు.

గుల్బర్గా ఇంటర్మిడియేటు కళాశాల

౧౫౪౩ మహమ్మదు అతావుల్రహిమాన్, ౧౫౪౪ మహమ్మదుఅస్గర్ అహమదు అన్సారి అంది, ౧౫౫౨ మహమ్మదుఖాజాహుసేన్, ౧౫౫౩ మిర్జాహైదరుబేగు, ౧౫౫౪ మహమ్మదుఅబ్దుల్ అజీజుమజాహిది, ౧౫౫౬ మహమ్మదుఇబ్రాహింహుసేన్, ౧౫౫౮ బోడప్ప, ౧౫౫౭ సయ్యదు హుసేనొద్దీన్ అలీఖాన్. ౧౫౬౫ నసాల్ అహమదుఅలీ, ౧౫౬౬ అలీహుసేన్, ౧౫౬౭ మహమ్మదుహాఫీజొద్దీన్ హాశిమి, ౧౫౮౩ కే. కోనప్ప. ౧౫౮౬ కిషన్ రావుకర్లగి. ౧౫౮౮ కే. రామప్ప, ౧౫౮౭ బి. కిషన్ రావు, ౧౫౮౯ శరలింగప్ప, ౧౫౭౧ నారాయణసింగు, ౧౫౭౨ అప్పారావు, ౧౫౭౬ మల్లప్పఅడ్డికర్, ౧౫౭౮ యాన్. రామచంద్రుడు ౧౫౯౧ రామేశ్వరస్వామి చర్యాగ్యమఠము, ౧౫౯౪—సంగణగౌడాపటేల్, ౧౫౯౮—చినప్ప ఆందోలా, ౧౫౯౭—మాణిక్యరావుగోగి, ౧౬౦౦—హాఫీజ మహమ్మదు సిద్దిఖ్, ౧౬౦౩—రఫీఉఅహమదు, ౧౬౦౫—మహమ్మదుఅవరేష్ ఆర్కేర్వి. ౧౬౦౮—మహమ్మదు ము[illegible]. ౧౬౦౭—మహమ్మదు అబ్దుల్వహీద్. ౧౬౧౦—మహమ్మదుజహాంగిరలి, ౧౬౧౧—మహమ్మదుఅబ్దుల్ హమీదు. ౧౬౧౨—హుసేన్ అజ్మతుల్లా. ౧౬౧౪—శేషన్ సిద్దప్ప పవ్నాలకర్. ౧౬౧౫—కే. సిద్దరామప్ప, ౧౬౧౮—వసంతరావు. ౧౬౨౦—సంగప్ప, ౧౬౨౧—యాస్. వినాయకరావు. ౧౬౨౨—గోవిందప్ప ౧౬౨౩—యం. కోట్రప్ప, ౧౬౨౪—విశ్వనాథ్ ౧౬౨౬—హెచ్. రాఘవేంద్రరావు, ౧౬౨౮—జి. తిమ్మప్ప.

గుల్బర్గానూతన విద్యాలయోన్నత పాఠశాల

౧౬౫౩—మహమ్మదు అజిమొద్దీన్ ముజాహిదు. ౧౬౬౦—మల్లప్పపటేల్ అలంద్కర్ ౧౬౬౧—అప్పారావు, ౧౬౬౪—రాఘవాచారి కంరాకర్, ౧౬౬౯—ఈశ్వరంతు సామాంకే, ౧౬౮౨—కే. కృష్ణాచారి. ౧౬౮౬—వీరభద్రప్పబంది, ౧౬౮౭—పద్మావి, ౧౬౭౧—బస్వప్పకాళ్ళె

(ఖాస్గీ)

౧౮౮౬—మల్లప్ప, ౧౮౮౯—బి. రాంచంద్రారెడ్డి.

రాయచూరు

౧౬౯౩ జి. రామారావు, ౧౬౯౪ శ్రీనివాసాచారి, ౧౬౯౫ మహమ్మదు అబ్దుల్ అజీజ్, ౧౬౯౭ మజాకీసప్ప.

లాతూరు

౧౮౦౨ అబ్దుల్ బారీ, ౧౮౦౪ గులాంమొయినొద్దీన్ [illegible] అపజయము; ౧౮౦౯ సయ్యదు అజీజొద్దీన్, ౧౮౧౫ [illegible] రావు, ౧౮[illegible] శేషన్ సిద్దప్ప, ౧౮౨౮ భగవాన్ రావు, ౧౮౨౯ అప్పారావు, ౧౮౩౦ రంగనాథ్ రావు, ౧౮౩౧ వెంకటేశ్వరరావు, ౧౮౩౩ మారుతిరావు, ౧౮౩౪ భాస్కరరావు దేశపాండ్యే, ౧౮౩౬ కిషన్ రావు, ౧౮౩౮ వసంతరావు, ౧౮౩౯ అచ్యుత్ రావు.

యాదగిరి

౧౮౪౩ మహమ్మదు మహబూబుద్దీన్ పాషా, ౧౮౪౪ అబ్దుల్ కరీంఖాన్, ౧౮౪౫ సయ్యదు మహబూబు హుసేన్ [illegible], ౧౮౪౬ ఖాజాబాషా హుసేన్ ౧౮౫౦ మహమ్మదు మహబూబు హుసేన్, ౧౮౫౩ మహమ్మదువహీదొద్దీన్, ౧౮౫౮ [illegible] రావు, ౧౮౫౭ వెంకోజీజగన్నాథు, ౧౮౫౯ దశరథ,

౭ వ పేజి చూడుడు

విండ్సరు ప్రభువు సింప్సనుసతుల వివాహము

నిరాడంబరముగ ఫ్రాన్సులో జరుగుట

మాంటు జూన్ ౩

నేటిదినము నిరాడంబరముగ ఫ్రాన్సులోని మాంటునగరముగ విండ్సరు ప్రభువు సింప్సను సతీగార్ల వివాహము జరిగెను. ఫ్రాన్సుదేశపు సంప్రదాయములననుసరించి మాంట్సునగరపు మేయరు డాక్టరు మిర్చియురుగారి ఎదుట విండ్సరు ప్రభువు సింప్సనుసతి నేడు సమముగ ౧౧-౪౭ గంటలకు హాజరై తమవివాహమును రిజిస్టరుచేయవలయునని కోరిరి అచారప్రకారము మేయరుగారు వధూవరులను ఈక్రిందివిధముగ ప్రశ్నించిరి:—

"భార్యను సంరక్షించుట భర్తధర్మము. భర్తయెడల విధేయత చూపుట భార్యధర్మము. ఈ ధర్మములనిర్వర్తింప మీరు అంగీకరించుచున్నారా?" విండ్సరు ప్రభువుగారు విస్పష్టమగువిధమున తమ అంగీకారమును ప్రకటించిరి. సింప్సనుసతి గద్గదస్వరముతో తమ అంగీకారము చెప్పెను. పిమ్మట వధూవరులు రిజిస్టరులో సంతకములు చేసిరి మేజరు మెట్‌కాఫు గారు విండ్సరు ప్రభువుసాక్షిగను, హార్మనుకోజర్సుగారు సింప్సనుసతిసాక్షిగను సంతకములు చేసిరి.

పిమ్మటదంపతుల నభినందించుచు మేయరు గారిట్లు చెప్పిరి.

"విధివైపరీత్యమువల్ల ఫ్రాన్సుదేశమున ఈ వివాహము జరుగుచున్నది. ఫ్రాన్సుదేశ మిత్రకోటిలో చేరిన బ్రిటనుదేశమునకు రాజుగనుండి ప్రజలవిశ్వాసమును, ప్రేమను చూరగొనిన మహనీయుడు వరుడుగనున్నాడు. ఆదేవిధమున గాఢమగుస్నేహసంబంధములుగల అమెరికా దేశపు పుత్రిక వధువు. మీ ఇరువురకును ధన్యవాదములనందజేయుచు భగవంతుడు మీకు ఆరోగ్యము సౌఖ్యము ప్రసాదించుగాకయని ప్రార్థించుచున్నాను."

పిమ్మట విండ్సరుదంపతులు తమభవనమగు క్యాండీకోటకువచ్చి అచ్చట వేదికయెదుట తివాసీలపై వేయబడిన రెండుదిండ్లమీద మోకాళ్లపంచినిలిచిరి. రెవరెండు జార్డెయినుగారు ప్రార్థనలుజరిపి దంపతులను ఆశీర్వదించిరి. వివాహము ముగియగనే ఫ్రాన్సుప్రధానమంత్రి బ్లంగారు వధూవరులకు తమఅభినందనములతో పంపిన పుష్పగుచ్ఛములు వారికిఇవ్వబడెను.

పిమ్మట అతిథులతోకలసి దంపతులు విందారగించిరి. ఈవిధమున విండ్సరుప్రభువుగారి వివాహము జరిగిపోయినది. నగరమంతయు ఫ్రాన్సు, బ్రిటను, అమెరికా దేశముల జెండాలతో అలంకరింపబడెను. ఉత్సాహమును ప్రకటించుచు నగరవాసులు శుభ్రమగువస్త్రములు ధరించి వీధులలో నిలిచియుండిరి. విండ్సరు ప్రభుగారున్న క్యాండీకోటకుపోవు రోడ్డున్నిటియందును పోలీసువారునిలిచి కోటకుపోవు మోటారుబండ్లను తనిఖీచేయుచుండిరి.

భవనపుసారాలో నిలిచియున్న ఫోటోగ్రఫర్లయెదుటకు దంపతులువచ్చి కొన్నినిమిషములునిలిచిరి. ఫొటోగ్రాఫర్లు ఛాయాపటములను తీసికొనిరి.

విండ్సరుదంపతులు సాయంకాలము ౬ గంటలకు ఆస్ట్రియాకుప్రయాణమైరి. ఆస్ట్రియాలో ఆర్నాల్డ్‌స్టీను నగరమున ఒకభవనమును ప్రభువుగారు మూడుమాసములకు అద్దెకుతీసికొనియున్నారు.

నేటిదినము కొన్ని లండనుపత్రికలు విండ్సరుప్రభువుగారిని అభినందించుచు సంపాదకీయవ్యాసములను ప్రకటించినవి.

"డైలీమెయిలు పత్రిక" ఈక్రిందివిధముగ సంపాదకీయవ్యాసమును ప్రకటించెను:—

విండ్సరుప్రభువుగారిని బ్రిటిషువారు ఎన్ని విధముల పీడించవచ్చునో, ఎన్నివిధముల అవమానింపవచ్చునో అన్నివిధముల పీడించి, అవమానించిరి కుటుంబమునకు చేరినవారు మిత్రులు వివాహమునకుపోకూడదని అధికారులు నిర్ణయముగావించిరి. చర్చిలు వివాహమును బహిష్కరించినవి కొని, ఒక్కవిషయమును మాత్రము గమనింపవలెనియున్నది. బ్రిటనుజాతి విండ్సరుప్రభువుపై అయిష్టతగలిగియున్నదని చెప్పుటకెంతమాత్రము వీలులేదు. విండ్సరుప్రభువుపట్ల బ్రిటన్ప్రజలు సానుభూతి చూపకూడదను ఉద్దేశముతో అధికారులు ఇట్టిచర్యలు తీసికొనిరనిన, వారిఉద్దేశము విఫలమైనదనియే చెప్పవచ్చును. ప్రభువుగారిదేశమున కొనర్చినఅపారమగు సేవను సంస్మరించుచు వారియెడల కృతజ్ఞతాభావము బ్రిటనుప్రజలు ఈ వివాహసమయమున సానుభూతిచూపెదరని నమ్ముచున్నాము."

౬-వ పేజి తరువాయి

వరంగలు ఇంటర్మీడియేటు కళాశాల

౧౭౧ మహమ్మదు అబ్దుల్ రషీదు ౧౭౨౧ మహమ్మదు అబ్దులహఫీజు, ౧౭౨౭ మహమ్మదు సరాజొద్దీన్, ౧౭౨౯ మిర్జాహుసేన్ బేగు, ౧౭౩౦ మహమ్మదుబషీరొద్దీన్. ౧౭౩౩ సయ్యదుబద్రొద్దీన్ ఖాద్రి, ౧౭౩౫ యస్. రాజన్న, ౧౭౩౮ వి. సత్యనారాయణరావు, ౧౭౩౭ కే. జనార్ధన్‌రెడ్డి, ౧౭౩౯ ఆర్. కృష్ణయ్య, ౧౭౪౦ ఎం. కృష్ణారెడ్డి, ౧౭౪౧ బి మల్లారెడ్డి, ౧౭౪౨ యం. జగన్మోహన్‌రెడ్డి ౧౭౪౩ టి. రాజవీరు, ౧౭౪౫ కే. వరదరాజ, ౧౭౪౮ గులాందస్తగీర్, ౧౭౪౯ మహమ్మదు యూసఫు, ౧౭౫౦ గులాం జీలానిసలీం ౧౭౫౧ ఖాజా అబ్దుర్రహిమాన్, ౧౭౫౩ మహమ్మదు హబీబొద్దీన్, ౧౭౫౫ మహమ్మదు అమీనొద్దీన్, ౧౭౫౭ బి సత్యనారాయణరావు, ౧౭౬౦ ఎస్. సుఖారాం, ౧౭౬౧ సురేంద్ర నారాయణసింహ్మ్ఠాన, ౧౭౬౨ టి. సత్యనారాయణ, ౧౭౬౪ గంగాధరరావు.

మహబూబాబాద

౧౭౬౯ మహమ్మదు ఉస్మానొద్దీన్, ౧౭౮౧ డి. హరిప్రకాశరావు, ౧౭౮౨ టి. చక్రపాణి, ౧౭౮౩ అబ్దుల్మజీద్. ౧౭౮౪ ఆక్బరలీ, ౧౭౮౫ వి. వెంకటేశ్వర్లు, ౧౭౮౬ ఎం. సాంబశివరావు.

ఖమ్మంమెట్టు

౧౭౮౭ సయ్యదలీరజా, ౧౭౮౯ మహమ్మదు సర్వర్ (డిష్టింక్షనుతో అపజయము). ౧౭౯౦ మిర్జాసజాదలీబేగు. ౧౭౯౧ సయ్యదు అబ్దుల్ ఉబూద్, ౧౭౯౨ బి. అప్పారావు, ౧౭౯౪ టి నృసింహ్మరావు, ౧౭౯౫ మహమ్మదు అల్యాసుఖాన్. ౧౭౯౬ సయ్యదు జవాదుహుసేన్, ౧౭౯౮ వి. రాఘవరావు, ౧౭౯౯ జి. రామారెడ్డి, ౧౮౦౨ కె సుబ్బారావు, ౧౮౦౩ వి. జగన్నాథరావు, ౧౮౦౪ డి. సత్యనారాయణ.

కరీంనగరము

౧౮౦౬ మహమ్మదు అఫ్జల్, ౧౮౦౮ మహమ్మదు అబ్దుల్హఫీజ్, ౧౮౦౯ మహమ్మదు హమీదుద్దీన్, ౧౮౧౧ మహమ్మదు అలీ మొహియొద్దీన్, ౧౮౧౦-మహమ్మదు అబ్దుర్రహిమాన్. ౧౮౧౧ సత్యనారాయణ, ౧౮౧౪-పి. సదానందం. ౧౮౧౫ ఎల్. కోటయ్య. ౧౮౧౬-అమానుల్లాఖాను, ౧౮౧౭-గౌస్ మొహియొద్దీను. ౧౮౧౯ మహమ్మదు అబ్దుల్‌గఫూర్ (వీరుమిగ్గురు డిష్టింక్షనుతో అపజయము) ౧౮౨౧-మహమూదలి, ౧౮౧౦-రాంరావు, ౧౮౧౪- నారాయణరెడ్డి,

జగత్యాల

౧౮౧౯-మహమ్మదు ఇమాం; ౧౮౨౦ మిర్జాహాదుబేగు; ౧౮౨౧ సయ్యదు అబ్దుల్ వహాబు; ౧౮౨౩-వి. హెచ్-వెంకటనర్సింగరావు; ౧౮౨౪ డి-రాజగోపాలరావు. ౧౮౨౫ ఖాజా జైనొద్దీను; ౧౮౨౬-మహమ్మదు అబ్దుల్ జలీల్; ౧౮౨౭-రాజనృసింహులు; ౧౮౨౯. జి-లింగప్ప.

విండ్సరు ప్రభువు

వారి సతి

గోల్కొండ రైతులపై

భూఖామందులకసి

దుష్కాంతాలూకావద్ద మొఱ

హైద్రాబాదు; తేది ౨౬:-

గోల్కొండపురపు రైతులు తాలూకా రెండవ మండలాధికారివద్ద మహజరునొకటి పెట్టుకొనిరి. అందు కుదిగువిధముగా గలదు:-

"మేము ఈ గ్రామపు పరివాసులమైయున్నాము. వ్యవసాయదారులగు కొందరు మాభూములనుత్ర్గించిన విషయములో ఇదివరకు తమకడ పెట్టుకొనిన మహజరు చేసేనను కలిగి పగతీర్చుకొనుటకు మాకిష్టులను బాధించుచున్నారు. మాభూములలోగల బావులను లెక్కచేసికొనివారు పైగకూడా స్వాధీనపరచుకొనియున్నారు. చేనులందు పశువులపుట్టగాని సంచరించుచున్నారు.

---

౨౮ రోజులనుండి నిరాహారము

హైద్రాబాదు; తేది ౨౬:-

నూరఖానా బజారు హైద్రాబాదు లో నివసించు మౌల్వీజాగీరు న్యాయస్థానపు మహకిమతయుగు మహమ్మదు అబ్దుల్ ఖాజీ మౌలవి మాయదు అబ్దులతీఫుఅను బాలుడు ౨౮ రోజులనుండి నిరాహారవ్రతము పట్టియున్నాడు. ఇతనికి హకీం మౌల్వి మహమ్మదు అజంసిద్ధిఖిగారును మరియు మౌల్వి మహమూదు సదానిగారును చికిత్స చేయుచున్నారు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

౧ జూన్ 1937 బుధవారం సాయంత్రం 7 గంటలకు నిలయపుమందిరములో శ్రీశ్రీ రాజా బహద్దరు వెంకటరామారెడ్డి ఒ. బి. ఇ. వారి అధ్యక్షతక్రింద శ్రీమతి రత్నాకర గారు హిందుస్థానీ సంగీతమును గానము చేయుదురు. కావున అందరు సకాలమునకు దయచేయ ప్రార్థితులు.

ఖండవల్లి లక్ష్మీరంజనం

కార్యదర్శి.

పత్రికా విలేఖరులును,

గ్రంథాలయ సహాయులునగు

గుండా కృష్ణమూర్తి గుప్తగారు

[illegible]

[illegible] చాల ఉత్సాహము. [illegible] అభిమానముగ [illegible] పత్రికలలో [illegible] వారు [illegible] క్రింది వాటిని నవరించుటకు సాస్త్రమైనన్ని మార్గముల యత్నించువారు.

ఇష్టాగోష్ఠి

—అంగీరసుడు.

నూతన రాజ్యాంగం ముందంజ

ఇండియామంత్రి జట్లాండు ప్రభువు పార్లమెంటులో హిందూదేశములోని రాష్ట్రీయ స్వాతంత్ర్యప్రతిష్ఠాపనమును గురించి మార్చి ఏప్రిలు నెలలలో పలుకుటకు నిశ్చయించిన సటానాలేక నిశ్చయించిన ఏప్రిలు పట్టాభిషేకము వారములో పలువిధముల యీ ప్రకటన నాటకముకొనక వారేమి! జట్లాండు "శాస్త్రి"లాంటి [?] మాట్లాడెనని కొందరి అభిప్రాయములు. ఇదంతా పట్టాభిషేక సమయమునకు ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వమును గురించి సుముఖాభిప్రాయమును కలిగించుటకై పన్నాగమని దూరమాలోచించిన తోచకలదు. ఇండియామంత్రియొక్క కట్లాంటి సాభాషలో విస్పష్టముగ ఏదీ గోచరముకాదు. కొందరు ఆశాపరులు జట్లాండు ప్రభుసిమాటలను గురించి భ్రమపడుచున్నారు. జూలైలోనో, ఆగష్టులోనో ప్రతిష్టంభన మేర్పడిన రాష్ట్రములలో శాసనసభలు సమావేశపరచబడును అపుడు గవర్నరులుండగా కాంగ్రెసువారిని (వారు వాగ్దానములనివ్వకుండా స్థితిని) మంత్రివర్గములను తీసికొనుటకు ... కాంగ్రెసువారు సహజముగ ... ఒకరిద్దరు కాంగ్రెసువారు శాసనసభలలో మాగమున్నపై విశ్వాసరాహిత్య తీర్మానము తెస్తెదరు. "ఈ మా [గవర్నమెంటు] అనేక ... కాంగ్రెసు వారికిచ్చిన మాటను ... చుటచేత" అనే ధోరణితో గవర్నరు ... ప్రకారం శాసనసభలను రద్దు చేసి ప్రభుత్వమును స్వాధీనము చేసికొనవచ్చును.

* * * *

నిజాం మహారాష్ట్ర మహాసభ

"మహారాష్ట్ర మహాసభ"ను గూర్చి విలేకరి సుమ "గోలకొండపత్రికా" సంపాదకీయములో ఆంధ్రమహారాష్ట్ర కర్నాటకమహాసభల తరఫున ఒక కేంద్రసంఘమేర్పడుట మంచిదని యున్నది. ఈ అభిప్రాయముతో అన్ని ప్రాంతములవారు ఏకీభవించెదరని విశ్వసించుచు. ఆ ట్రాకేంద్రసంఘమేర్పడిన పిమ్మట "రహా కెదర్కనుి"వాదుల భావము లట్లు దానో సూచిన అనియున్నది. సదరు కేంద్రసంఘములో మూడు ప్రాంతీయసభలనుండి ఒకొక్కదానినుండి అయిదుగురు సభ్యుల చొప్పున ఎన్నికోబడవలెను. ప్రతిసంవత్సరము మూడు ప్రాంతములలోను ప్రత్యేక ప్రత్యేకముగ మహాసభలు జరుపుకొనుట. ఆయా స్థాయిసంఘములనుండి ఎన్నికోబడిన కేంద్రసంఘమునకు పంపబడినవారు పూర్ణ ప్రాతినిధ్యముతో నుండగలరు. అందుచే నిజాంరాష్ట్రీయ మహాసభ లేకపోయినను పరవాలేదు. భాషా, ప్రాంతీయ మహాసభలే స్థాయిసంఘముతో—విశేష కార్యక్రమమునంతను చక్కబెట్టుకొనగలవు.

* * * *

జిన్నాగారి కంగారుకు అర్థము

ఈమధ్య జిన్నాగారు ప్రస్తావించిన ముస్లింలీగును కులతత్వసంఘమనుటకన్న మైనారిటీ [అల్పసంఖ్యాక] సంఘమని జవహర్లాలుగారు చెప్పియుండిన బాగుండెడిదనిరి. ఈ అల్పసంఖ్యాకజనులకు తగినట్లు ముస్లిం లీగులో యితర మైనారిటీసంఘముల వారిని సభ్యులుగా జేర్చుకొన్నారా? క్రైస్తవులను, పార్సీలను నిక్కచ్చి అనుయుక్తవారిని చేర్చుకొన్న పిమ్మట మైనారిటీ సంఘమనిన యర్థముండును. తన లీగులో అందరు మహమ్మదీయులే యున్నచో దానిని కులతత్వసంఘమని జవహర్లాలుగారు వచించుటలో తప్పేమి కలదు? ఎంత గవర్నమెంటు తెరచాటున ప్రోత్సాహమిచ్చుచున్నను, ఎంతహాయిగా పవలించుటకు ప్రత్యేకనియోజకవర్గ సౌఖ్యాలేర్పడి యున్నను, పూర్వమువలె జిన్నా మొదలగువారికి ముస్లిం ప్రజాసామాన్యముపై నాయకత్వము నిలిచేటట్లులేదు, అందుచేతనే జిన్నామహమ్మదాలిగార్కి కంతకంగారుపుట్టినది. జిన్నాగారు అభిప్రాయముపై అభిప్రాయము తరచుగ పత్రికలకిచ్చుచు తన కులతత్వవిధానమును సమర్థించుకొనుచున్నారు. కాంగ్రెసువారు ముస్లింప్రజాహృదయమును జాతీయ మహాసంస్థపై మరలించుటకు సర్వప్రయత్నములు చేయుచున్నారు.

—

సన్ లైఫ్ యెష్యూరెన్సు ఆఫ్ కనడా

౯౭½% లాభముల పాలసీదారులకే

గర్వింపదగిన విజయము

సన్‌లైఫు ఎష్యూరెన్సు కంపెనీయొక్క సంవత్సరాంతపు లెక్కలు బయటబడినవి—అవి అంకెలు యీ పత్రికలోన వేరొకచోట చూడవచ్చును—ఈ కంపెనీయొక్క ఆర్థికస్థితిమిక్కిలి ఉత్సాహకరముగానుండి ప్రతిపాలసీదారును గర్వింపదగియున్నవి— కంపెనీయొక్క ఆస్తి రూ ౧౯,౩౭,౦౦,౦౦౦ చేగా ప్రగాహింపబడి మొత్తము యిప్పుడు ౨,౧౩,౧౯,౬౭ ౬,౦౦ అయియున్నది— ముప్పది సంవత్సరముల వుండుట ౬,౭౫,౦౦,౦౦౦ మాత్రమేయుండి క్రమక్రమముగా యభివృద్ధినొంది ౧౯౩౬లో ౫౬,౨౬,౬౧,౦౦౦ అయెను— పాలసీదారులకు లాభములను పంచియిచ్చుటకై యీ కంపెనీవారు క్రొత్తగా తమంతతామే నిర్ణయించిరి— ఇది పాలసీదారులకెంతయు సంతోషకరమైన విషయము— ఈ కంపెనీయొక్క డైరక్టర్లు, ౯౭½ లాభము పాల్లొన్న పాలసీదారులకు భాగస్తులకు ౧వజనవరి ౧౯౩౭ నుండి చెందునట్లు తీర్మానించిరి— ఇందువలన పాల్గొనుచున్న పాలసీదారులందరు అత్యున్నతమైనలాభమును పొందుచున్నారు— ఈ విషయముయొక్క యథార్థమును పాలసీదారులైనవారు త్వరలోనే తెలిసికొనగలరు.

ఒక క్రొత్తకల్పన

కంపెనీయొక్క యెష్యూరెన్సు అక్టును సరించి పాల్గొనువారివద్దనుండి వచ్చిన మిగులు మొత్తమున నూటికి ౯౦ వంతులు పాల్గొను పాలసీదారులకే వినియోగింపవలయును అనియున్నది కాని సన్‌లైఫు ఆఫుకనడా, ౯౭½% నతిమ పాలసీదారులకిచ్చుచున్నదన, కంపెనీయొక్క అభిప్రాయము పాలసీదారులకు చాలతృప్తికరముగాక తప్పదు.

వాల్యుయేషన్

౧౯౩౬ సంవత్సరపు ఆర్థికస్థితులెంకులో హామీద్రవ్యమును ఆదాయవ్యయపట్టికలో యథాప్రకారముగానే చేర్చియున్నారు. కానివాటిధరయిప్పుడు చాల పెరిగిపోయినది. గవర్న మెంటుబాండ్సు ౨౫,౭౯౭,౩౦,౦౦౦ యున్న మరియు యితరబాండ్లనుకలసి మొత్తము ౭౪,౯౪,౦౨,౦౦౦ అయి, మొత్తము ఆస్తిలో నూటికి ౪౦ వంతువయున్నవి.

కంపెనీయొక్క ఆదాయము రు ౧౦,౬౨౫,౫౦ ఆకు వృద్ధినొందినది. మరియు నికరాదాయము ౩౦,౦౦,౦౦,౦౦౦ మిగిలియున్నది.

నిలువబలము

వరుసగా రెండవసంవత్సరమున వడ్డీమొత్తము ఎక్కువగా గూడబెట్టబడినది. కంపెనీయొక్క నిలవధనమ్ముక్రొత్తగా చేర్చబడిన, దైవికముగావచ్చు ఖర్చులకొరకనికొంత, మిగులు అనికొంత మొత్తములు చేర్చుటచే చాలవృద్ధినొందినది. యీ విషయమంతయు కంపెనీయొక్క నిజస్థితిగెల్లడిపరచుచు ఆయుప్రథమ న. బౌక క్రొత్తహద్దును దాటినదని తెలియపరచుచున్నారు.

—

మెక్సికోలో కిరసనాయిలు పరిశ్రమ పనివారి సమ్మె

౨౮మేవాడు ౧౨ త్రిగ౨౫గంటలనుండి మెక్సికో కిరసనాయిలు పరిశ్రమ పనివారు సమ్మె కట్టెదరని ప్రకటింపబడినది. నూటికి ౫౧ చొప్పున జీతములను హెచ్చింపవలయుననియు, కార్మికసంఘముల నేర్పరచుకొని సంఘముల ద్వార తమ కష్టనిష్ఠురములను తెలపుకొనుటకు ఇవ్వవలయునని యు కార్మికులుకోరియుండిరి. ఈ రెండు కోరికలను గురించి యజమానులకు పనివారికి గడచిన౬మాసములనుండి వివాదము సాగుచుండెను. రాజీప్రయత్నములు ఫలించనందున పనివారు సమ్మె కట్ట తీర్మానించుకొనిరి. ఈ సమ్మెవల్ల మెక్సికో పరిశ్రమలలో ప్రధానమైన కిరసనాయిలుపరిశ్రమయందు పనులు నిలిచిపోవును— కార్మికశాఖా మంత్రి మెక్సికో అధ్యక్షుడు ఈతగాదాను పరిష్కరింప ప్రయత్నించుచున్నాడు. మెక్సికోకిరసనాయిలు కంపెనీలలో విదేశీయులు చాలధనము పెట్టియున్నారు. బ్రిటిషువర్తకులు మూలధనములో దాదాపు సగము మొత్తమును పెట్టుబడి పెట్టియున్నారని తెలియుచున్నది.

అమెరికా ఉక్కు పనివారి సమ్మె

అమెరికాలో పెద్దఉక్కుకంపెనీలకర్మాగారములయందలి పనివారు సమ్మెకట్టియున్నారు—ఈ యంత్రాగారములందు మొత్తము మీద ౭౦వేల మంది పనివారున్నారు.

—

మీ సతీసుతలకు సహాయహస్తము.

ఋతుసంబంధమైనరోగములను ... నివారించును

లోధ్ర

... లోధ్ర

కేసరి కుటీరం


ఎగ్మూరు

మదరాసు

కిర్లోస్కర్

కిఫాయత్ రాహట్

తక్కువఖర్చులో తృప్తియైనపని



1,200గ్యాలనులనీరు ఒకగంటలో తోడగలదు

వివరములకు:—

కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్ కిర్లోస్కర్ వాడి (సతారా)

:—పాట్నె అండుకో, శికింద్రాబాదు.

కె. వి. ఆలూర్కర్ అండుకో, గుల్బర్గా.

సరిహద్దులో ప్రభుత్వ విధానము తప్పు, ప్రయోజన శూన్యము

ఇందుకు ప్రభుత్వమువారి రికార్డులే నిదర్శనములు

ఆచార్య కృపాలినీగారి విమర్శ

అలహాబాదు మే ౨౩

మే ౨౨వ తేదీని సరిహద్దుదినము జరుపు సందర్భములో ఆచార్య కృపాలినిగారీక్రింది ప్రకటన గావించిరి.

సరిహద్దులో ప్రభుత్వమువారి విధానమును ఖండించుతీర్మానములో కాంగ్రెస్ ఆయిదు కారణములను పేర్కొనినది. ౧ ఇంతవరకు అమలులోనున్న విధానమంతయు విఫలమైనది. (౨) సామ్రాజ్యతత్వమునకొరకే తీవ్రతతో అవలంబింపబడినది (౩) అధికముగా పెరిగిపోవుచున్న సైనికవ్యయమునకు హేతువగుచున్నది (౪) యుద్ధములేని పరిస్థితులలో సామ్రాజ్య సైన్యమునకు తర్ఫీదు నిచ్చుచున్నది (౫) అనుసరింపబడుచున్న పద్ధతులు క్రూరముగను, అనాగరికముగను, భయంకరముగను నున్నవి.

గత ౧౦౦ సంవత్సరములకు పైగా నమలులోనున్న ఈవిధానమువలన ఇండియాలో శాంతిభద్రతలు ఏర్పడలేదు. పోనీ ఆకొండజాతులైనను నెమ్మదిపడలేదు. ప్రతి సంవత్సరము నధికాయవ్యయములను చర్చించునపుడిచ్చుట ఉపన్యాసములలో ఈవిధానమువలన సైనికవ్యయమెంతెక్కువ యగుచున్నదో తెలియుచున్నది.

యుద్ధము జరిగియు జరుగని పరిస్థితులలో సైనికులకు శిక్షణ నొసగుటకే విధానములో నేర్పడియున్నదను విషయము ప్రభుత్వమువారి రికార్డులలోనే యున్నది.

ఇంగ్లండులోనుంచబడిన సైనికులకుగూడ ఇండియాలో శిక్షణపొందుటకు సరిహద్దులో అనుభవము సంపాదించుటకుడీనిలో స్పష్టముగ నున్నది. ప్రభుత్వమువారు సరిహద్దులలో అనుసరించుచున్న విధానము కడుక్రూరమైనదని బ్రిటిషువారే అంగీకరించినారు. బ్రిటిషు జాతీయ ప్రభుత్వము వైమానికులనుండి బాంబులను వేయుట గాలిలోతీవ్రముగా నిరసించి ఇట్టియుద్ధపద్ధతులయెడ తమ అసహ్యభావము వెలిబుచ్చినారు.

అందువలన ప్రభుత్వమువా రంగీకరించిన విషయములే వారిసరిహద్దువిధానమును ఖండించుచున్నది. ఈఖండనమువలన ఖిల్జీజాతుల పక్షమును కాని పఠానులనుగాని కాంగ్రెసు బలపరచుచున్నదనికోని అర్థముకాదు. ఈరెండును వేరువేరు విషయములు. ఖిల్జీజాతులను శాంతిపద్ధతులపైననే సాధువులనుగా చేయవలెను. ఈకలహముల సమయము పైనున్న కొండజాతులు నుద్రేకపరచబడినప్పుడు సరిహద్దులలోని నివసించువారి సోదరులేల సాధువులుకాకుందురు. శాంతిమార్గములచే దానిని సాధింపవచ్చును. దక్షిణ సరిహద్దులలో నివసించు కొండజాతులు అచిరకాలములో నెమ్మదిపరచబడిరి. ఒకవేళ ఈకొండజాతులు ఇంకను మొండివారైనను వారిని జయించుటకు ఒకరికో ముస్సోలినీ గాలినుండివేయు బాంబులు లేకుండ బ్రిటిషువారింతకంటె కష్టతరవిషయములు సాధించినారు. కొండజాతులను ఇతర భారతీయులతో కలుపకుండుటలో ప్రజాభిప్రాయమునుబట్టి ప్రభుత్వము నడచుకొనుటలేదు. సర్కారుజయించుట భారతీయులకిష్టములేదు. అయినను ప్రభుత్వమువారు కానలేరు. అట్టివిశేషమో పెద్దసైనిక వ్యయమునకును సామ్రాజ్యసైన్యమునకు శిక్షణ ఇచ్చుటకును అవకాశములుండవు.

సామ్రాజ్యలాభముకొరకై అనుసరించుచున్న విధానమువలన అనేక ఫలితములలో హిందువులకు కలుగుకష్టమొకటే. ౧౦౦ సంవత్సరములనుండి హిందువులకు అచ్చటరక్షణ చేకూరకపుడు వారు తెలివైనవారయినచో తమ శ్రేయమునకు ఇతరమార్గములు వెదుకవలయును.

ప్రభుత్వమునకు హిందువులపైననే అభిమానమున్న యెడల, ఇదివరకొక యూరపియను స్త్రీని ఎత్తుకొనిపోబడినపుడు దానిమీదకోపోడిన కే ఇప్పుడెపహరింపబడిన హిందూ స్త్రీలవిషయమై ఉద్రేకించియుండెడివారు. అందువలన తమ రక్షణమునకు హిందువులు ప్రభుత్వముపై నమ్మట నిష్ప్రయోజనము.

పెషావరు మే ౨౩

౨౫ ౨౬ తేదీలు హాం. రాజ్ మక్ ప్రాంతములలో పెద్దవానకురిసినది. ౨౫ తేదీ రాత్రి రాజ్ మక్ వద్ద చిన్నకలహము జరిగినది. అక్కి మార్వాల్ నుండి నిన్నటిదినము రైలు అపాయములేకుండ వచ్చి చేరినది. దక్షిణ వజీరు స్థానములో శత్రువులుయింకను అల్లరులు చేయుచున్నారు.

౨౫వ తేదిజరిగిన కలహములో డబ్ల్యూ బిషప్, సిరిలేగార్డుకు గాయములు తగిలినవి.

పార్లమెంటు సభ్యుల జీతములు హెచ్చింపు

లండను, మే ౨౩

పార్లమెంటుసభ్యుల జీతములను సంవత్సరమునకు ౪౦౦ పౌనులనుండి ౬౦౦ పౌనులకు హెచ్చించుటకు ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరని నేటిదినము కామన్సుసభలో బాల్డ్విను గారు ప్రకటించిరి. సభయందలి అన్నిపక్షములవారు కరతాళధ్వనులు గావించిరి.

బ్రిటనుకు యుద్ధభయము

ఆహార పదార్థములలో స్వాతంత్ర్యమునకై యత్నము

లండను మే ౨౩

బ్రిటనుదేశమున ఉత్పత్తియగు పంటలను వృద్ధిచేసి యుద్ధమేర్పడినచో ఆహార పదార్థములకుగాను ఇతరదేశములపై ఆధారపడకుండునట్లు, తగుఏర్పాటులను గావింప బ్రిటను ఆర్థికశాఖ కార్యదర్శి మారిసనుగారు ఒక కార్యక్రమమును తయారు చేసియున్నారు. నేటిదినము కామన్సుసభలో మారిసనుగారు ఈకార్యక్రమ వివరములను తెలిపిరి.

భూమిసారము:- సారమును వృద్ధిచేయుటకై రైతులకు ధనసహాయ మివ్వబడును. తక్కువ ధరలకు ఎరువులు రైతులకు విక్రయింపబడును.—గోధుమలను ఉత్పత్తి చేయు రైతులకివ్వబడు ధనసహాయము అధికముచేయబడును. ధాన్యముల ధరలను స్థిరపరచుచు చట్టములు గావింపబడును. ఎట్టిరోగత కలుగని విధమున తగుఏర్పాటులు గావింపబడును. పశువుల రోగములచికిత్సకుగాను సంవత్సరమునకు ౬౦ లక్షల పౌనుల వ్యయము చేయబడును. ఈకార్యవిధానమును అమలువరుచుటకు సంవత్సరమునకు ౨౦ లక్షల పౌనులు అధికముగ వ్యయము కాగలదని మారిసనుగారు తెలిపిరి.

[illegible] పేజీ తరువాయి

ఇతర పరిశోధనలు

ఈరాష్ట్రములో ప్రత్తిపరిశోధనశాఖ ముందు [illegible] ఏర్పాటుచేయబడి కొన్ని ప్రాంతములకును [illegible] వ్యవసాయ శాఖ [illegible] కొత్త రకము [illegible] [illegible] గలుగునట్లు, ఇప్పుడు పైరు చేయబడు ప్రత్తిలో [illegible] కనుగొను ప్రయత్న ము [illegible] ప్రారంభించబడి పోయినదా [illegible] ఈ విచారణచే [illegible] పరిశోధన [illegible] విషయములు తెలిసినవి [illegible] ఆధారముగ చేసికొని ముందు [illegible] మార్గములను సూచించుట కై హైదరాబాదు ప్రభుత్వము వారును, భారతీయ కేంద్ర కార్యాసంఘము వారును ఆలోచించుచు న్నారు, వీరలే ప్రారంభపరిశీలనలకు ఖర్చు [illegible] భరించిరి.

౩. పోయిన కొలదిసంవత్సరముల లోమా [illegible] ఇంకొక సమస్య నిజామా బాదు జిల్లాలో నిజాంసాగరప్రాజెక్టుకు అంద [illegible] నున్న భూముల్లలో ఉత్తమ జాతిదగు [illegible] ప్రత్తిని తరి పైరుగా చేయుటకు ఏమా త్రము అవకాశముగలదనునది ఈవిచారణఇం [illegible] జరుగుచున్నది అయినను ఇంతవరకునుపరిగిన [illegible] ముందుఫలితము సంతృప్తికరముగ నుండగలదను ధైర్యమున్నది

౪ పరిశ్రమకై ఇతర పదార్థములవలెనే ప్రత్తికిని క్రిమిబాధయు రోగము బాధయు వచ్చుచుండును, ప్రత్తికాయపురుగు [coll- [illegible]] అను చిన్నపురుగులు ప్రత్తికాయలుకొ [illegible] చున్నప్పుడు వాటిలోని పదార్థముమతిని [illegible] కాలువట్లుగాని, పండకముందే ప [illegible] గాని నూటికి అంతంతులు లేకనుమా [illegible] రూపాయలు ప్రతిసంవత్సరము నష్ట ముగుచున్నది భారతీయకేంద్ర కార్యాసపంఘ మువారిచ్చు ద్రవ్యసహాయ్యముతో ఈ పురుగు [illegible] గడచిన అయిదేండ్లనుండి పరిశోధనలుజరుగుచున్నవి ఈపరిశోధనల ఫలి తముగా ప్రతిసంవత్సరము సుమారు౧౦౦౦౦౦ ఎకరముల్లలో ప్రత్తిపండించు రంచదరపుమై [illegible] ప్రాంతము [illegible] దానినినిర్ణయించుకొని అ వట [illegible] పురుగుల బాధను తొలగించుమార్గముల [illegible] ఫలితముని దర్శనముగ జూ[illegible] పరి

[illegible] విషయములను ఆచరణలో బెట్టదలచిన దశ ఇప్పుడువచ్చినది

౫-ప్రత్తి తెగుళులు పెద్దరోగములలో విల్ట [illegible] రోగము ఒకటి ఈరాష్ట్రమందు కొంతన ష్టము కలిగించుచున్నది- మొక్కలు పెరుగునప్పుడు ఏ దశలోనైనా అవురుసుపట్టి, అవిమెంటనే చావ వచ్చును-అందుచే పంటలో కలుగునష్టము (ము ఖ్యముగా ఈరోగమునతో [illegible] కొన్ని వేళల అపరిమితముగనుండును- క్రొత్త గా కనుగొనబడినరకములు ఈరోగమునకులోం గునవి కావు అనుటకీ, [illegible] నుండి జరుగుచు న్నది-ఈరోగమునకులొంగని క్రొత్త రకములు కనుగొనబడినవి-వాటిపంటపరిగణమును పంట [illegible] ను ఇప్పుడుపరీక్షించబడుచున్నది-త్వ రలోనే వాటిలో ఒకటియోరెండో రకములు పైరుచేయుటకు తయారుకాగలవు

౫ ఇదివరకే రాష్ట్రవటుల ఇప్పుడు తెలం గాణాలో సుద్దనేలలో చాలకొద్దిప్రత్తిపండిం చబడుచున్నది- ఈ తెలంగాణములో కొన్న తవిద అముదాలు ముఖ్యముగా పైరుచేయపడు ను-వ్యాపారము నకుఉపయోగించు ప్రత్తికంటె పైరునే దానినైనను ఈ ప్రాంతమందు వేయు చో, వ్యవసాయకులఆదాయము చాల హెచ్చ గలదు-సంగారెడ్డిలో ప్రభుత్వక్షేత్రమందు చే యబడిన పరీక్షలును కొందరు రైతుల భూ ములలో వేయబడినపైరులును సుద్దనేలలో వర్షాధారముగ మంచిగిరాకిగల పైరువేయు ట సాధ్యమని నిదర్శనముగ చూపినవి-ఇక్క డకూడ గావురాని ప్రత్తిజాతినుండి మంచిఫలి తము తేలి ది-

ఈరాష్ట్రములో వ్యవసాయ పరిశ్రమకు ప్ర త్తిసేద్యము ఎంతో ముఖ్యతమమైన శాఖయ ని [illegible] చెప్పి ఈ ఉపన్యాసమును ముగించుచున్నా ను-వ్యవసాయశాఖవారు రైతులకు ప్రత్తిపంట వలన ఎక్కువలాభములు వచ్చునట్లుచేయుటకు కొంతప్రయత్నము చేసినది-ఇట్లేప్రత్తి నాణ్య మునభివృద్ధి చేయుటకును నిశ్చయించినది- కా [illegible] ఇంకను సాధ్యమైనపనియున్నది- [illegible] పూర్ణానదులపై [illegible] కట్టించినచో ఇప్పుడు విశేషముగా వర్షాధారముగు ప్రత్తి పైరు పండిం చు విశాలప్రాంతములకనేకములకు నీటికాలు వల సౌకర్య మేర్పడగలదు-ఇందువలన క్రొత్త గా పరిశోధించి పరిష్కరించవలసిన క్రొత్త సమస్యలుదయించగలవు-

౧-౭వ పేజీ తరువాయి

ఒకవిధమైన వైద్యాలయముగా నుపయోగిం చెడి ౧౭ బళ్ళు అంబ్యులెన్సు సహాయమున కై వచ్చియున్నది పైయుడ్డివద్ద సీటికష్టనివా రుచేయుటకు వచ్చినశత్రువులపై అచ్చటకొండ లయున్న వారలు సాకులంపేల్చిరి ఇడాక్ లో ని నీటిసప్లయవద్దనున్న సంరక్షకులపై శత్రువు లు తుపాకులుపేల్చగా, సైనికులు వారి పైనర ఫిరంగులు ప్రయోగించిరి-

సిమ్లా మే ౩౧

నిన్నటిదినము మొదటి రెండవపై ౧దవని పాయి దళమును బన్నా బ్రిగేడును పాసల్ క్యాంపునుండి సాహూ గారియర్ క్యాంపుల మీదుగా సామ్ అగ్రాడ్ కు ప్రయాణమైరి వె నుకనుండి ౧౫౦ మంది శత్రువులు వెంబడించి రి దీనివలన జరిగిన కలహములో ౨౩ గురు శత్రువులు మరణించిరి సైనికులకుకూడ పలు గురు అయిదుగురకు గాయములు తగిలినట్లు తె లియుచున్నది

రాజమక్ వారాయివద్ద శత్రువులను వెం బటక్కై రాజమక్ బ్రిగేడు ప్రయాణమైనది కొ ని మార్గములో యెట్టిరగళ్లా—రమును జరుగ లేదు జాండోలాకు సమీపమున స్పీన్ కొయి వద్ద దక్షిణ వజీరుస్థానపు స్కౌటులు శత్రుసే నలతో పోరాడిరి- దీనివలన [illegible] వారికి చా ల నష్టముకలిగినది- వెంటనే వారు తూర్పుకై పుగా పా పోయిరి-

[illegible] వతేదీని భిట్టానియా జిర్గాకు ప్రభుత్వ మువారు క్రిందిసందేశమంపిరి- బ్రిటిషువ ప్ర వములో [illegible] రిముద్దదారులు చోర డినం దుకు వారిని తప్పక శిక్షింపవలెను- దీనికై మరిరెం దరు ఖాస్సాదారులను నియమింపవలెను- కా వున వీరికిఆగు ఖర్చులను జిర్గాకుయిచ్చు అం [illegible] వెన్నునుండి తీసికొనదమనిరి- వానికిజిర్గా వా ము అభ్యంతరపెట్టలేదు-

---

The best medium for reaching 7 million Andhras, of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నైజాం రాష్ట్రము ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 12. | Mondy 7—6—1937 | No. 9

సరిహద్దులో శత్రువుచే బ్రిటిషు సేనలకు అధికశ్రమ

ఇపీఫకీరు ఒక చోటినుండి ఇంకొక చోటికి పారిపోవుటయేగాని చిక్కుటలేదు

సిమ్లా, మే ౨౧

బన్నూజిల్లాలో కొందరు దోపిడిగాండ్రు ౪ దుకాణములలో దోపిడిచేసి కొన్నిపశువులను తీసికొనిపోయిరి. నలుగురు హిందూబాలికలను ఎత్తుకొనిపోయిరి. ౧౯వ తేది రాత్రి బన్నూమీరాల్ రోడ్డుపై కావలియున్న వానిని కొట్టిరి. ఎంగమల్లారాయని పరీక్షించుటకు వెళ్లిన రమాక్ బ్రిగేడు యేమియుత్తరసాకారము లేక తిరిగివచ్చిరి. వానావద్ద యిద్దరమస్‌హూద్‌లను కొన్నాదాయులు పట్టుకొనిరి. గుంపులు మరల అల్లరికి ప్రారంభించిరి. మన్నాయికిపడమట జామ్‌లోయలోను. షూజాలోను గుంపులు విస్తరించుచున్నారు. ౧౯వ మే తేదిరాత్రి బన్నూ ఫెచూరోడ్డువద్దనున్న ఉమర్‌టల్లాఖేల్ గ్రామమును ౫౦ మందిగుంపులు ముట్టడించి నలుగురబాలికలను ఎత్తుకొనిపోయిరి ౪ దుకాణములలో దోపిడిచేసిరి. మరియొక హిందువును ఎత్తుకొనిపోయిరి. గానిజానిఖేల్ ... మాలిక్లద్వారా బన్నూరుపం... తేరి

సిమ్లా, మే ౨౩

౨౧వ మే తేది సాయంకాలము ఘూనియా క్యాంపును విద్రోహులు ఎదుర్కొనిరి. రాత్రి టోచీరోడ్డుమీదనున్న ఒకవంతెనకుపడగొట్టిరి. ఒన్నుపటాలము ఘూరియన్ క్యాంపున పోవుటలోపున విద్రోహులు వారినెదుర్కొనిరి. వానికలన శత్రువులలో ౩౭ గురు మరణించిరి. ౩౦ మందికి తీవ్రముగా గాయములుతగిలినవి నేటి రాత్రి డేరాయిస్మాయిల్‌ఖాన్‌కు ౯ మైళ్లలోనున్న టాకోట్లిగ్రామమును ఒకపెద్దగుంపు యెదుర్కొనినది. ఒక హైందవ స్త్రీని. ఒక బాలుని చంపిరి. ౭దుకాణములనుదోపిడిచేసి, ఒకంతెలను తోలుకొనిపోయిరి.

సిమ్లా, మే ౨౪

మే ౨౧, ౨౨ రాత్రి నాహాశిబిరము పై శత్రుసేనలో ౫౦ గుండ్లు ప్రేల్చిరి ప్రభుత్వసైన్యములకెవరికిని యేనష్టముకలుగలేదు. మే ౨౨వ తేదిని ఘూరియన్ శిబిరమువద్ద ఒక ... కట్టుటకు వచ్చుచుండగా ౧౦౦ మంది శత్రువులగుంపు వచ్చి అడ్డగించినట్లు తెలియుచున్నది. ప్రభుత్వసైన్యము మరఫిరంగులతో శత్రువులను ఎదిరించి. శత్రువులను తరిమివేసిరి. వారిలో ౧౧ గురు మరణించినట్లు తెలియుచున్నది. అర్దల్ రెండవ బెటాలియనులో ఇద్దరు సిపాయిలు చనిరి. ౪ గురికి గాయములుతగిలినవి.

మే ౨౧వ తేదీనిసేనాసమూహములో వైమానిక బాంబులవలనసంభవించిన మొత్తము ౫౦ మంది యుండునట్లు తెలిసినది. ఆరైటులలో ౧౧గురు ఫ్రాంటియర్ పోలీసు రైఫిల్సుదళము ... ఉండెను. ... శత్రువులబాహుల వెంటనే ... మిచ్చిరి ... శత్రువులలో ... గురు గాయపడినట్లు తెలిసినది. ప్రభుత్వపక్షములో ఇద్దరు, ... సోల్జర్స్ ౪ గురు గాయపడిరి.

... గుంపు ... అడ్డగింపవలెనని ... ఫ్రాంటియర్ పోలీసులు, ... కాని ... గాలి ... ప్రయాణము ... ... వారి ... సైనికులు ... వెదకి వెదకి ... వచ్చిరి.

... ప్రాంతములో శత్రువుల చిన్న ... అక్కడక్కడ ... ... కొని ...

౨౫, ౨౬ తేదీలను రాత్రివేళ ఘూరియన్ క్యాంపుపైనను, లాకునద్దనున్న కోపలాకువద్దనున్న కోపలావారిమీదను శత్రువులుగుండ్లుప్రయోగించిరి. సెయిద్‌గీ వద్ద నీటివసతిని పాడుచేయ సమకట్టిన శత్రులముతా చెదరగొట్టబడెను.

న్యూఢిల్లీ, మే ౨౫

సరిహద్దుపోరాటములో వజీరుస్థానమందు తమకర్తవ్య నిర్వహణము సాహసపరాక్రమములు ప్రకటించినవారికి "ఇండియను డిస్టింగ్విష్డు మెడల్" ను బహుమానము చేయ సర్వసేనాధ్యక్షులు మంజూరు చేసినట్లు, ఉత్తరనాయకత్వము నవజేఁదిన సేనాని ప్రకటించినాడు.

ఇపీ ఫకీరు దొరకలేదు

సిమ్లా, మే ౨౭

మధ్యవజీరుడివిజను సైనికులు సమునది కనుమ మార్గమున ప్రయాణమై ౭ గంటలనిముసములకు, ఇపి ఫకీరు నివాసస్థానమైన అరసాలుకోట చేరిరి. కాని ఫకీరు కనబడలేదు. అతడా ప్రాంతమును పరిత్యజించినట్లు కన్పట్టుచున్నది.

బన్ను బ్రిగేడు సైనికులుకూడా. ఆసమయముందే అరసాలుకోటకు తూర్పు ఒకమైలుదూరమున విడిసిరి. అక్కడక్కడ తుపాకులను ప్రేల్చువారు మాత్రముండిరి.

ఈకోటన తెల్లవారుజామున చీకటిలో బయలుదేరిన ఇన్ఫెంటి బ్రిగేడు సైనికులు అరసాలుకోటనుండి బిచ్చికపాకు యొక్క దక్షిణముగా బయలుదేరి ౬ గంటల ౫౦ నిముషములకు ఏదురించువారులేక నాలుగుమైళ్ళుప్రయాణముచేసిరి. ౮ గంటలు అయ్యేటప్పటికి, అరసాలుకోటకుతూర్పుగా ప్రయాణముచేయుచున్న బన్నుబ్రిగేడు వారికి మూడున్నరమైళ్ల దూరములో యుండిరి. లోయనుడాకివారినుండి మే, ౨౨,౨౪ తేదీలవారు ఇద్దరు హిందువులను ఎత్తుకొని పోయిరి,

ఇపి ఫకీరు గతమూడు మాసములనుండి నివాసముగా ఏర్పరచుకొనిన అరసాయికోట సమీపమునుండి అతనిని వెడల నడచుటయే. కాని ఫకీరు ఈ సైన్యములకు పట్టుబడునని తోచదు.

ఇపీఫకీరు గ్రామమునకు పారిపోయెను

౨౮ తేదిలో శత్రువుల అలజడికనబడలేదనియే చెప్పవచ్చును. ప్రభుత్వసైన్యములు అర్సల్‌కోట చుట్టుపట్ల వెదకుచున్నవి. తజని క్యాంపుమీదమాత్రము శత్రువులు కొన్ని తుపాకులు ప్రేల్చిరి. ఇదార్ వంతెనను ముందుగుండుతో ప్రేల్చి, పాడుచేయవలెనని శత్రువులు చాల ప్రయత్నించిరి. మూడుగనులు మందుగుండు పెట్టిరి అందులో రెండుప్రేలినవి. ఒకటిప్రేలలేదు. ఆవిధముగను వంతెనను బ్రద్దలుచేయ్యలేకపోయెను. మే ౪వ తేదిమొదలు ౧౧వ తేదీవరకు శత్రువులలో ౧౨౫ మంది చచ్చిరి ౭౪ మందికి బలమైన గాయములు. మే ౧౨వ తేదీ ౭౬ గురు చచ్చిరి, ౪౨ గురికి బలమైన గాయములు, ౨ గిని ఖైదుచేసిరి. మే ౧౫వ తేదీ ౪౦ మందిచచ్చిరి, ౫ గురికు గాయములు. మే ౨౭వ తేదీ ౧౧ గురు చచ్చిరి. ప్రస్తుతము వజీరుస్థానరంగములో పనిచేయుచున్న సైనికుల సంఖ్య ౩౫,౦౦౦ మంది.

ఈకలతల నన్నిటిని పుట్టించుచున్న ఇపీఫకీరు దక్షిణదిక్కునయున్న మహాసూదులదేశమునకు పారిపోయెనని తెలియుచున్నది. ఇతడు అర్సల్‌కోటలో ఉండునని తెలిసి బ్రిటిషుసైన్యములు చాలరహస్యముగ రెండుముఖములనుండి చుట్టుకొని వచ్చుటకు సన్నాహములు చేసెను. కాని ఆవిషయము అతనికి ఎటో తెలిసినది. వీరి కన్నను ముందుగానే ఇపీఫకీరు తనబలముతో అర్సల్‌కోటను విడిచిపెట్టి పలాయనమయ్యెను. సైన్యములకన్న ఎక్కుడు చురుకుదనమును ఘాపించి, ప్రభుత్వమువారి చేతులలో చిక్కకుండ తప్పించుకొనెను. ఎట్లు ఈసన్నాహమును తెలుసుకొనగలిగెనో, ఎట్లుఎవ్వరికిని తెలియకుండ పారిపోగలిగెనో చిత్రముగనున్నది సైనికులు రెండుదినములు ఆచుట్టుపక్కలను వెదకిరి. ప్రయోజనము లేకపోయినది.

ఇప్పుడు ఫకీరు మహాసూదుల ప్రదేశములో రక్షచేసుకొనెను. ఈమహాసూదులు చాలవరకు ప్రభుత్వమునకు స్నేహితులే. ఇంకు సైనికులు ఆప్రదేశమునకుపోవుటయు. ఫకీరు చిక్కగలడని తలించుటకు అవకాశమున్నది. ఫకీరు భావిప్రయత్నము తెలిసినంతవరకు ఏమినిశ్చయించుటకును వీలులేదు.

సిమ్లా; మే ౨౯:-

వజీరుస్థానములో అలజడి ఈమధ్యను ఎక్కువ అగుటచేత, ప్రభుత్వమువారు ప్రయత్నములను మరింతతీవ్రముగ జేయుచున్నారు. ఇరాక్‌నుండి మరినాలుగు బాంబులువేయు విమానములు ౨౭,౨౮ తేదీనవచ్చినవి. ఈవిమానములన్నియు వజీరుస్థాన విషయములోనే ఉపయోగింతురు. ౨౭వ తేదీన జరిగినసంఘటనలో మేజర్ జనరల్ వార్‌క్లే నాయకత్వమున నున్నవారిలో నాయకులలో నలుగురును హతులైరి. ముగ్గురు కనబడలేదు. మరణించియుందురని తలంచుచున్నారు. ౬ గురు యూరోపియులు, ౯ మంది గూర్ఖాలు, ౪ గురుభారతీయులు గాయములుపడిరి.

బన్నూ, మే ౨౯:-

౭౦ లేక ౯౦ మందిగల ఒక అల్లరిమూకఆ శనివారమునాడుదయము బన్నూకు మూడుమైళ్లలోనున్న జామ్‌నర్మ్‌ఖేల్ బజారును దోపిడిచేసి ౧౨ దుకాణములను ధ్వంసముచేసి, ఒక వైద్యునియింటిని కాల్చివేసెను. సరిహద్దుపోలీసులు వెంటనే గ్రామమునకువచ్చిరి. కొంచెముఆలస్యముగా వచ్చుటవలన దోపిడిదొంగలు తప్పించుకొని పారిపోయిరి. ఆర్థికమంత్రి మెహార్ చంద్ ఖన్నా గారు శనివారము నాడు బిన్నూకువచ్చిరి అక్కడ హిందువులను, సిక్కులను మంత్రితో రాయబారముపల్పిరి. మంత్రిగారు ఆదివారము నాడు నజామ్‌నర్మ్‌ఖేల్‌కు వెళ్లెను.

ఉత్తర వజీరిస్థానములోనున్న యూసుఫ్ ఖేల గ్రామస్థులను సౌందర్యులను చందార్ ... దు సాయంత్రము చీకటిపడినతరువాత ఒకహిందువు ఇల్లునుండి తనయింటికి పోవుచుండెను. దోపిడిదొంగలు వానిని ఎత్తుకొనిపోయి ఆగ్రామంలోని పఠానునివాసులు తక్షణమే మాలిన్నను చూచిరి. ఇపీఫకీరును, అతని లెఫ్టినెంటులను కలసుకొని ఎత్తుకొనిపోయిన హిందువులను విడుదలచేయుటకును, హిందువులతో యికమీదట జోక్యముకలుగజేసికొనకుండుటకును ౧౨వందిమాలికులనునియమించిరి. అట్లు హిందువులను ఎత్తుకొనిపోవుచుండిన తాను ఇపీఫకీరుసహాయులపై ప్రతీకారము చేయుదుమని చెప్పిరి.

రాయబారులు ఇపీఫకీరుతో సంప్రదించుటకు వెళ్లిరి. అప్పుడే మానూఖేలనుండి పఠానుడు ఇంకొకవార్తను ఇపీఫకీరుకుపంపిరి. అక్కడనుండు ఒకహిందువుని ఎత్తుకొనిపోయిరట.

సిమ్లా; మే ౩౦:-

వజీరుస్థానములోనున్న క్యాంపులవద్ద మే నెల ౨౮,౨౯ నాటిరాత్రులలో అంతయు శాంతియుతముగానుండినది. దత్తాఖేల్ బాలభటులుండు స్థలములపైకొన్ని గుండ్లుప్రేల్చిరి. నిన్నటిదినము మొదటియిండియన్ ఇన్ఫెన్ బ్రిగేడువారు అర్యాలుఖాట్‌కు ఈశాన్యమునకున్న రెండవయిండియన్ ఇన్‌ఫెంట్రి బ్రిగేడుమకలుసుకొనిరి. పైయిద్దరును పాసాలుక్యాంపునకువెళ్లిరి. అక్కడ ఎవరినిఎదుర్కొనలేదు. దక్షిణవజీరిస్థాన్ శాంతియుతముగానున్నది అక్కడక్కడ అల్లరిదారులుకొంచెము అల్లరి చేయుచుండిరి. బన్నూకు మైలుదూరములోనున్న ధర్మఖేలు గ్రామమును నిన్నరాత్రి ౩౦ మందిగల ఒకగుంపు దోపిడిచేసిరి.

ఇపీఫకీరుకాగితములు కొన్ని అధికారుల చేతులలో చిక్కినవి.

బన్నూ, మే ౩౧

ఈ మధ్య ప్రభుత్వమువారు ఇపీ ఫకీరుయొక్క ఆర్సల్‌కోట్ గుహను పట్టుకొని కొన్ని పత్రములను పట్టుకొని స్వాధీనముచేసుకొనిరి. వాటిని చదివించుటకు భాషాపరిజ్ఞానముగలవారికిచ్చిరి. వారలను కొవనట్లేకాగితముల ముఖ్యమైనమెనచో గొత్తరహస్యములు తెలియును. ఇపీ ఫకీరుపక్షమున యిప్పటివరకు యుద్ధము చేయుచుండిన టోరిఖేల్ జాతివారు అలసిపోయియున్నారు. వారికి ఆహారపదార్థములు తగ్గిపోయినవి. వీరు ప్రభుత్వముతో రాజీ కొరుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. కావున వారి ప్రాంతములో ప్రభుత్వమువారు జూన్ ౫వతేదీ జిర్గా జరుపవలెనని విమానములమీదనుండి లేఖలు పడవేయించిరి. ఇట్టిఫనూవేళము ప్రభుత్వముతో సహకారములేనిది మదరమ గావున ప్రభుత్వమువారు టోరిఖేలుల ముట్టడితో అగించి జిర్గానుజరుపునట్లు చేయుమను సాహాఫకీరు వీరికిమధ్యవర్తిగానుండుటను ఒప్పుకొనెను. పరిస్థితులిట్లు ఉన్నచో తప్పకుండ ఇపీ ఫకీరు లొంగిపోవునని తలచుచున్నారు.

ఇపీఫకీరు అర్సాల్‌కోటలో తనగుహను విడిచివెళ్లెను. ఇతడు తనసోదరునిగోరీ దర్శించినపిదప సాకుతూ లోయలో నివాసమేర్పరచుకొనునని తెలియుచున్నది.

మొదటిసారి సేనలు ఆర్సాలకోటలో ఫకీరుగుహలో ప్రవేశింపనున్నారు. అతడు ఇంకను ఆ గుహలోనున్నచో, ఘోరమైనయుద్ధముజరుగవచ్చును.

౧౧వ పేజీ చూడుడు

౧౧వ పేజీ చూడుడు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress, Hyderabad. Editor K. Balakrishna Reddy